ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 171 ★★★ Telephone : 1361

చందారేట్లు

	పోస్టులేకుండా	పోస్టుతో
	రు. న్యా.	రు. న్యా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 120336

"ఆల్బిన్స్" స్టీలు ఫర్నిచరుకు
ఈ దిగువ పట్టణములలో స్టాకిస్టులు కావలెను.
గుడివాడ, ఏలూరు, తెనాలి, మచిలీపట్టణము.
వివరములకు వ్రాయగోరెదము.
డిస్ట్రిబ్యూటర్సు : ఫోన్ నెం. 498
పద్మజ కమ్మర్షియల్ కార్పొరేషన్
H.O. గవర్నరుపేట, విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 329 | విజయవాడ, జూన్ 11, 1963 మంగళవారం | 4 పేజీలు : : 7 నయాపైసలు

మొన్నటి ఉప ఎన్నికలలో కాంగ్రెసు అపజయాలపై దర్యాప్తు

మూడు, నాలుగు రోజులలోనే కమిటీని నియమించగలమని శ్రీ సంజీవయ్య ప్రకటన

తన సమక్షంలో శ్రీ రఘురామయ్య అభ్యంతరకరమైన ప్రసంగం చేయలేదని కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10—

ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంభవించిన పరాజయాలను గురించి దర్యాప్తు జరపడానికి మూడు నాలుగు రోజులలో ఒకసంఘాన్ని నియమించగలమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ చెప్పారు.

తెలంగాణాలో పర్యటించినప్పుడు కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య అభ్యంతరకరమైన ప్రసంగాలను చేసినట్టు తాను భావించడం లేదని ఆయన అన్నారు.

నేటి ఉదయమే ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ సంజీవయ్య విలేకరులతో మాట్లాడుతూ, ఉపఎన్నికలలో అపజయాలవల్ల సంస్థకు అంతగా దెబ్బలేదని, వాటివల్ల కాంగ్రెస్ వాదులు ఆలోచించుకొనడానికి వీలయినదని చెప్పారు.

ఉపఎన్నికలలో కాంగ్రెస్ వాదులే తమకు తాము ద్రోహం చేసికొన్నారని ఎ.ఐ.సి.సి. అభిప్రాయపడుతున్నదా అని అడుగగా ఈ దశలో ఆ విషయాన్ని గురించి ఏమీ చెప్పలేనని ఆయన అన్నారు.

ఉప ఎన్నికల పరాజయాలను గురించి చర్చించే నిమిత్తం ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలన్న సూచనను గురించి పరిశీలన జరిపారా అని ప్రశ్నించగా ఆక్టోబర్ నెలలో రాజస్థాన్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశం కానున్నందువల్ల, ప్రత్యేకంగా ఈసమస్య కోసం సమావేశాన్ని జరపనవసరంలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

కాంగ్రెస్‌లో జార్ఖండ్ పార్టీ విలీనం ప్రతిపాదన గురించి మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జార్ఖండ్ పార్టీ నాయకుడు శ్రీ జైపాల్‌సింగ్ జూన్ 17 వ తేదీన రాంచీలో సమావేశమై ఈ ప్రతిపాదన గురించి చర్చిస్తారని ఆయన అన్నారు.

తెలంగాణా పర్యటన సందర్భంలో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య చేసినట్టు చెప్పబడుతున్న అభ్యంతరకరమైన ప్రసంగంపై వివరణ కోరుతూ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య వ్రాసిన లేఖను గురించి మీ అభిప్రాయమేమి అని అడుగగా తాను ఆంధ్రలో లేనప్పుడు శ్రీ రఘురామయ్య అభ్యంతరకరమైన ప్రసంగాలను చేసి వుంటారని భావించడంలేదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు వివరణ కోరుతూ వ్రాసిన లేఖను గురించి అడుగగా, అవసరమైన పక్షంలో శ్రీ రఘురామయ్య సమాధాన మివ్వగలరని, దీనిపై పి. సి. సి. ఏదయినా నిర్ణయాన్ని తీసికొన్న పక్షంలో దీనిపై శ్రీ రఘురామయ్య ఏర్యాదు చేసినట్టయితే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తగు చర్యలను తీసికొనగలదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రదేశ్ రిజ్జింగ్ అఫీసర్‌పై సూపర్ వైజర్‌ను నియమించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంతీర్మానించినదని, పి. సి. సి. ఏకాభిప్రాయానికి వచ్చి రిటర్నింగ్ అఫీసర్‌ను నియమించుకోలేనప్పుడు అధిష్ఠానవర్గం ఆయనను నియమించవచ్చని శ్రీ సంజీవయ్య వివరించారు.

(శ్రీ రఘురామయ్య చేసినట్టు చెప్పబడుతున్న ప్రసంగాలు వివిధ కులాలకు చెందిన ప్రజలలో విద్వేషాలను కలిగించేవిగా వున్నవని, అందువల్ల ఇది పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని శ్రీ బ్రహ్మయ్య తన లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది. శ్రీ రఘురామయ్య కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో కలసి మే 11 వ తేదీ నుంచి 20 వ తేదీవరకు తెలంగాణాలో పర్యటించారు)

"ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలను ఢిల్లీలో చర్చించలేదు"

ఢిల్లీలో గతవారంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను చర్చించలేదని ఆయన చెప్పాడు.

పత్రికలలో వున్న విషయాలను గురించి తాను అంతగా పట్టించుకోనని ఆయన చెప్పాడు.

శ్రీ బ్రహ్మయ్య లేఖను గురించి ఆయన ఆశ్చర్యపడేకంగా ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ వాదులు మాటిమాటికి పత్రికలవారివద్దకు వెళ్ళకూడదని కొంతమంది కాంగ్రెస్ వాదులు సంస్థకు సంబంధించిన ముఖ్యమైన విషయాలనుకూడా వారికి తెలుపకముందే పత్రికలకు వెల్లడిస్తున్నారని, ఇలా చేయడంవల్ల పార్టీ పరువు పోతుందని, ఏదైన ముఖ్య విషయ మున్నట్టయితే అధిష్ఠాన వర్గం దృష్టికి తీసికొని రావాలని తెలియజేశారు.

తాను అమోదించిన తీర్మానాల నకళ్ళను సి. సి. సి. లు ఎ. ఐ. సి. సి. కి పంపడం మంచిదని ఆయన సూచించాడు.

కాంగ్రెస్, సోషలిస్టు పోరాటవర్గ తత్వానికి దారి తీయగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, అలాంటి దేమీ జరగదని ఆయన చెప్పారు.

కేంద్ర నీటి పారుదల మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఉప ఎన్నికలో ఓడిపోయినందువల్ల వెంటనే రాజీనామా చేయాలన్న సమస్యపై వ్యాఖ్యానించడానికి శ్రీ సంజీవయ్య నిరాకరించారు.

ఈ సమస్యను పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నాయకులైన ప్రధాని నెహ్రూకు వదలివేయడం మంచిదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్య ఇక్కడనుంచి అనంతపురం వెడతారు.

అమెరికా వెడుతూ దారిలో కయిరోలో ఆగిన సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు రాయబారి అజీమ్ హుస్సేన్ నతీమణి పూలమాలవేసి స్వాగతం చెప్పినప్పటి చిత్రం

రక్షణ బాండ్లను కొనండి
మీ ధనం భారతదేశానికి అక్కరకు రాగలదు

శ్రీ చవాన్ ఆరోగ్యపరిస్థితి క్రమంగా కోలుకొంటున్నట్టు డాక్టర్ల ప్రకటన

బొంబాయి, జూన్ 10— కడుపు నొప్పి వల్ల, తీవ్రమైన అలసటవల్ల నిన్నటి నుంచి అస్వస్థుడై నాసిక్ బంగళాలో విశ్రాంతి తీసికుంటున్న రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ క్రమంగా కోలుకొంటున్నట్టు నేడు డాక్టర్లు ప్రకటించారు.

శ్రీ చవాన్ ఆరోగ్యంలో అభివృద్ధి ఇప్పటివలెనే కొనసాగితే ఆయన ఒకటి, రెండు రోజులలోనే బొంబాయి రాగలరని భావిస్తున్నారు.

ప్రత్యేక పర్వత రాష్ట్ర నిర్మాణ సమస్య ఉప ఎన్నికల ఫలితాలు నిర్ణయించజాలవని ప్రధాని స్పష్టీకరణ

గౌహతి, జూన్ 10—కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు ప్రత్యేక పర్వత రాష్ట్ర సమస్యను ఎన్నటికీ పరిష్కరించ జాలవని ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టం చేశారు.

దిబ్రూగఢ్ నుంచి ఢిల్లీ వెడుతూ, ఇక్కడ ఆగిన సందర్భంలో పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

అంతకు ముందు శ్రీ నెహ్రూను విమాన నాశ్రయంలో అఖిల పక్ష కొండజాతి నాయకుల మహాసభ ప్రతినిధి వర్గం ఒకటి కలసుకొన్నది.

ఆ ప్రతినిధివర్గం సభ్యులతో ప్రత్యేక పర్వత రాష్ట్రం నిర్మాణానికి సంబంధించిన అనేక సమస్యలనుగురించి ప్రధాని నెహ్రూ 45 నిముషాలపాటు చర్చించారు.

* * *

గౌహతి, జూన్ 10 — అస్సాంలో మూడు రోజులపాటు పర్యటన జరిపిన పిమ్మట ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

పౌరస్వాతంత్ర్యాల కోసం నీగ్రోల పోరాటం

విజయం సాధించక తప్పదని అమెరికన్ మేయర్ల సభలో కెనెడీ ఉద్ఘాటన

హొనలులు, జూన్ 10—

తమ పౌరస్వాతంత్ర్యాలకోసం జరుపుతున్న పోరాటంలో నీగ్రోలు విజయం సాధించక తప్పదని, అది శాంతియుతంగా జరిగేటట్టు అమెరికన్‌లు తోడ్పడాలని ప్రెసిడెంట్ కెనెడీ నేడిక్కడ ఉద్ఘాటించారు.

అమెరికన్ మేయర్ల జాతీయ మహాసభలో ప్రసంగిస్తూ అమెరికా ఈ నాడు నైతిక, రాజ్యాంగ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు.

రానున్న కొలది మాసాలలోను దేశంలో మరికొన్ని నీగ్రో ప్రదర్శనలు జరగవచ్చునని ఆయన అన్నారు. నీగ్రోల పోరాటాన్ని శాంతియుత విప్లవంగా మార్చి తనకు సహాయ పడవలసిందిగా కెనెడీ మేయర్లను అర్థించారు.

అమెరికన్ ప్రజలందరి పౌరస్వాతంత్ర్యాలను గుర్తించాలని ఆయన అన్నారు. తమ పౌరస్వాతంత్ర్యాలకోసం నీగ్రోలు జరుపుతున్న పోరాటంవల్ల ఎట్టినష్టాలున్నప్పటికీ వారి విజయ సాధనకు వీలుగా శాంతియుతంగా జరిగేటట్టు మేయర్లు కృషి చేయాలని ఆయన అన్నారు.

అమెరికా మేయర్ల వార్షిక సమావేశానికి 650 మంది మేయర్లు, పురపాలక సంఘోద్యోగులు హాజరైనారు.

నీగ్రోల ప్రదర్శనలు

అమెరికాలోని ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలలో మొన్న జాతి వివక్షతకు వ్యతిరేకంగా నీగ్రోలు ప్రదర్శనలు జరిపారు. వచ్చే పది రోజులలో నీగ్రోల సమస్యను పరిష్కరించని పక్షంలో అట్టి ప్రదర్శనలు అముకూడా చేయగలమని పశ్చిమ తీర రాష్ట్రాలలోని నీగ్రో సంస్థ హెచ్చరించింది.

జార్జియా రాష్ట్రంలోని అట్లాంటా నగర కేంద్రంలో వున్న ఒక హోటల్‌లో ప్రవేశించడానికి మద్రాసు నీగ్రోలు యత్నించగా శ్వేత జాతీయులు కొంతమంది వారిపై దాడి చేశారు. ఈ సందర్భంలో ఇక్కడ 87 మంది అరెస్టు చేయబడ్డారు

కొన్ని ప్రాంతాలలో హోటల్స్‌లో నీగ్రోల ప్రవేశాన్ని అనుమతిస్తున్నారు.

వాలస్ వ్యతిరేకత

అలబామా యూనివర్శిటీలోకి నీగ్రో విద్యార్థులు ప్రవేశించకుండా అరికట్టే నిమిత్తం తాను స్వయంగా అక్కడ హాజరు కాగలనని అలబామా గవర్నర్ జార్జి వాలస్ ఒక ప్రకటన చేశారు.

మంగళవారం నాడు శాంతి, భద్రతలు కాపాడడానికి అయిదు వందల మంది ప్రాంతీయ నైతికులను బుకలూసాకు పంపినట్టు అలబామా గవర్నర్ వాలస్ ప్రెసిడెంట్ కెనెడీకి ఒక టెలిగ్రాం ద్వారా తెలియజేశారు.

యూనివర్శిటీలోకి నీగ్రో విద్యార్థులను చేర్చుకొనకుండా అలబామా రాష్ట్ర పోలీసులు విరోధించబోరని గవర్నర్ సమ్మిళిత వర్గాల వారు చెప్పారు. అయితే నీగ్రోల ప్రవేశాన్ని అడ్డగించే నిమిత్తం గవర్నర్ వాలస్ స్వయంగా అక్కడ వుంటారని ఆ వర్గాల వారు చెప్పారు.

ప్రపంచ సమైక్య సాధనకు కృషి

హాలీవుడ్‌లో భారతీయుల సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

హాలీవుడ్, జూన్ 10—

ఇతరులను గురించి ఒక నిర్ణయానికి వచ్చేముందు వారి అభిప్రాయాలను పూర్తిగా అవగాహనచేసుకొనడానికి యత్నించడం ద్వారా ప్రపంచ సమైక్యంకోసం కృషి చేయాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

తనను కలుసుకొనడానికి వచ్చిన భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌ను అభినందించడానికి కాలిఫోర్నియా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి అయిదువందల మందికి పైగా భారతీయులు ఇక్కడకు వచ్చారు.

హాలీవిడ్ తారల సమావేశంలో ప్రసంగం

డాక్టర్ రాధాకృష్ణన్ మొన్నరాత్రి హాలీవుడ్ కళల చిత్ర నిర్మాతలు, తారల సమావేశంలో ప్రసంగిస్తూ ఒక లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని కళాచిత్రాలను నిర్మించాలని ఉద్బోధించారు.

భారత రాష్ట్రపతి గౌరవార్థం అమెరికా కళల చిత్ర సంఘం వారు ఏర్పాటు చేసిన ఈ విందు కు ప్రముఖ నటులు మార్లిన్ బ్రాండో, విలియమ్ హెడెక్స్, చార్లటన్ హెస్టన్, లాన్సరీ, బార్బరారష్, డయానా బాకర్‌లు వార్నర్ బ్రదర్స్‌కు చెందిన జాక్ వార్నర్ ప్రభృతులు హాజరైనారు.

ప్రసంగ కళనచిత్రా పరిశ్రమలో ఇండియా రెండవస్థానం ఆక్రమించినదని అమెరికన్ కళనచిత్ర సంఘం అధ్యక్షుడు ఫ్రాంక్ ఫ్రీమన్ చేసిన ప్రసంగాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇండియాలో కళనచిత్ర నటులు, రాజకీయ నాయకులకంటె ఎక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తున్నారని, వారిని పార్లమెంట్ ఎగువ సభకు నామినేట్ చేయడం జరుగుతున్నదని భారత రాష్ట్రపతి చెప్పారు.

భారత కళనచిత్ర పరిశ్రమ ఫోటోగ్రఫీ, తదితర సాంకేతిక రంగాలలో వెనుకబడి వున్నదని చెబుతూ, త్వరలో పురోభివృద్ధిని సాధించగలవనడంలో తన కెట్టి సందేహం లేదని ఆయన అన్నారు.

లాస్‌ఏంజిల్స్ పర్యటన సమాప్తి

లాస్‌ఏంజిల్స్, జూన్ 10 — మెరీన్ ల్యాండ్ దృశ్యాలను సందర్శించడంతో రాష్ట్రపతి రాధాకృష్ణన్ లాస్ ఏంజిల్స్ పర్యటన నిన్న సమాప్తమైనది. ఆయన ఇక్కడ మూడురోజులపాటు పర్యటించారు.

మెరీన్‌ల్యాండ్ జనరల్ మేనేజర్ విలియమ్ మెహాన్ భారత రాష్ట్రపతికి 80 నిముషాలసేపు ఆ దృశ్యాలను చూపించారు.

సముద్రంలో వున్న మూడు పేలవేదలను ఆ హారాన్ని అందించడాన్ని ఆయన స్వయంగా చూశారు

డాక్టర్ రాధాకృష్ణన్ నిన్నరాత్రి ఇక్కడనుంచి న్యూయార్క్‌కు వెళ్ళారు ఆయన ఇక్కడ రెండురోజులపాటు వుంటారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌తో రచయితల సమావేశం

లాస్ ఏంజిల్స్, జూన్ 10—భారత రాష్ట్రపతి నిన్న ఉదయం ఇక్కడ ప్రముఖ రచయితలు, శాస్త్రజ్ఞులు, సాహిత్య వేత్తలతో కలసి పలహారం స్వీకరించారు

ఈ సమావేశానికి డాక్టర్ హగ్గర్డ్ అప్టన్ సిన్‌క్లయిర్, ఆయన నతీమణి ఇర్వింగ్ స్టోన్, నోబెల్ బహుమతి గ్రహీత వసగ్‌కార్ల పాలిన్, ఫ్రాంక్లిన్ మర్ఫీలు హాజరైనారు.

న్యూయార్క్ అగమనం

న్యూయార్క్, జూన్ 10 — భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం లాస్‌ఏంజిల్స్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ రెండు రోజులపాటు వుంటారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఆయన ప్రసంగిస్తారు. న్యూయార్క్ యూనివర్శిటీ డాక్టర్ రాధాకృష్ణన్‌కు "డాక్టరేట్ ఆఫ్ లాస్" డిగ్రీ ప్రదానం చేస్తుంది.

శ్రీమతి ఇందిరా గాంధి శ్రీనగర్ రాక

శ్రీనగర్, జూన్ 9— శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడకు వచ్చారు. ఆమె కొద్ది కాలంపాటు ఇక్కడ వుంటారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ శ్రీమతి ఇందిరా గాంధికి స్వాగతం చెప్పారు.

లావోస్‌లో శాంతి స్థాపన కృషి తిరిగి వైఫల్యం

ప్రాథమిక చర్చలు జరిపే స్థలంపై నాయకులమధ్య ఒప్పందం కుదరలేదట

వియన్‌టియన్, జూన్ 10—

లావోస్‌లో శాంతి స్థాపనకోసం ప్రాథమిక చర్చలను ఎక్కడ నిర్వహించాలన్న సమస్యపై జరిగిన ప్రయత్నాలు తిరిగి విఫలమైనాయి.

శిఖరాగ్ర సమావేశాన్ని జార్స్ మైదానంలో ఏర్పాటు చేయడానికి తటస్థవర్గం నాయకుడు ప్రిన్స్ సౌవన్నఫౌమా, పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సుఫానువోంగ్‌లు అంగీకరించారు. అయితే ప్రాథమిక చర్చలను జరిపే స్థలంపై వారికి అంగీకారం కుదరలేదు.

ప్రాథమిక చర్చలను జార్స్‌మైదానం సమీపంలోని పాథెట్ లావో కేంద్రమైన కాంగ్‌ఖేలో జరపాలని ప్రిన్స్ సుఫానువోంగ్ మొన్న సూచించారు.

అయితే ఈ చర్చలు వియంటియన్‌లోనే జరగాలని ప్రధాని సౌవన్న ఫౌమా నిన్న ప్రకటించారు.

తూర్పు లావోస్‌లో పోరాటం కొనసాగింపు

నిన్న మధ్యాహ్నం తూర్పు లావోస్‌లో శతఘ్నుల కాల్పులు వినవచ్చినవని జార్స్ మైదానానికి అరుమైళ్ళదూరంలో వున్న మొవాంగ్‌ఖన్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక బృందం తెలియజేసింది.

జాంగ్‌ఖేన తోమ్మిది మైళ్ళ ఉత్తరంగా వున్న లాన్‌ఖాక్ పట్టణాన్ని పోరాటం కొనసాగుతున్నదని తటస్థవర్గం సైన్యాధికారులు చెప్పడంలేదు.

లాన్‌ఖాక్ పైకి గత వారం గెరిల్లాలు దాడిచేసి దాన్ని ఆక్రమించుకొన్నట్టు వారు చెప్పుకొన్నారు. పెక్కు స్థావరాలు తటస్థవర్గం ఆధీనంలోనే వున్నవని వారు వివరించారు.

మొవాంగ్‌ఖన్‌పై పెద్ద పెట్టున దాడి జరిగినట్టు ఒక విదేశీ వార్తాసంస్థ చేసిన ప్రకటనను తటస్థవర్గం సైనిక ప్రతినిధి ఖండించాడు

మొవాంగ్‌ఖన్ నుంచి మొన్న ఇక్కడకు వచ్చిన తటస్థవర్గం సైన్యాధిపతి జనరల్ కాంగ్లి మిశ్రవాద నాయకుడు జనరల్ పోమీ నొసవాన్‌తో నిన్న గంటకుపైగా చర్చలు జరిపారు.

పాథెట్ లావో రేడియో ఆరోపణ

హాంగ్‌కాంగ్, జూన్ 10 — జనరల్ కాంగ్లి, జనరల్ పోమీనొసవాన్‌ల సేనలకు అమెరికా విమానాలద్వారా ఆయుధాలను సరఫరా చేస్తున్నదని కిమ్యూనిస్టు పాథెట్ లావో రేడియో ఆరోపించినట్టు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఉత్తర వియత్నాం నుంచి ఉక్కుల ద్వారా పాథెట్ లావో సేనలకు ఆయుధాలు అందుతున్నవన్న వార్తలను రేడియో ఖండించినదని వార్తాసంస్థ పేర్కొన్నది.

శ్రీ జయప్రకాశ్ భావి కార్యక్రమం

బీహార్‌లో గ్రామదానోద్యమ ప్రచారం చేయడానికి నిర్ణయం

పాట్నా, జూన్ 10—బీహార్‌లో గ్రామదాన ఉద్యమ ప్రచారంపై తన దృష్టి కేంద్రీకరించడానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిర్ణయించుకొన్నట్టు రాష్ట్ర సర్వోదయ మండలివర్గాల ద్వారా తెలుస్తున్నది. ఆచార్య వినోబాభావేతో సంప్రతించి ఈ నిర్ణయం గైకొనబడింది.

శ్రీ జయప్రకాశ్ ఈ నెల మధ్యలో గయ జిల్లాలో పర్యటిస్తారు. తరువాత ఆయన ఇతర జిల్లాలలో పర్యటిస్తారు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్ష ఫలితాలు 2 వ పేజీలో

ఇండియా-నేపాల్ సైనిక వ్యవహారాలు

రాజు మహేంద్ర ప్రభృతులతో చర్చించినట్టు భారత సర్వసేనాని జనరల్ చౌధురి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 10—

ఇండియా నేపాల్‌ల సమష్టి సైనిక వ్యవహారాలను గురించి రాజు మహేంద్రతోను, నేపాలీ సైనికాధికారులతోను తాను చర్చలు జరిపానని ఇండియా సర్వసైన్యాధికారి జనరల్ జె. ఎన్. చౌధురి నిన్న చెప్పారు.

న్యూఢిల్లీకి బయల్దేరి వచ్చేముందు ఆయన ఖట్మండూవిమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ తాను నేపాల్‌లో వున్న వారం రోజులలోను నేపాలీలు తనపట్ల ఎంతో సౌహార్దాన్ని ప్రదర్శించారని అన్నారు. జనరల్ చౌధురి నిన్ననే ఇక్కడకు వచ్చారు.

ఈ ఉపఖండంపై దాడి జరపడానికి టిబెట్‌ను సైనిక స్థావరంగా వినియోగించరాదన్న పాక్ ప్రెసిడెంటు వ్యాఖ్యపై మీ అభిప్రాయ మేమిటని విలేకరులు అడుగగా ఇది నిజంకాదని ఆయన చెప్పారు.

చైనీయులు నిర్మించిన మన భారతీయ యుద్ధ వైదీలు తమ నిర్వంధకాలంలో ఉన్నతమైన నైతికశక్తిని చూపారని గూర్ఖా సైనికులందరూ విడుదల చేయబడ్డారని వారందరూ జట్టు జట్టుగా స్వదేశానికి వచ్చారని ఆయన వివరించాడు.

నేడే చూడండి
అనుపమ చిత్రం
ఈడూ జోడూ



"రేపు మీ పుట్టిన రోజుకి నాకు మంచి సిల్కు చీర కొనాలి; కొనకపోతే నామీద ఒట్టే!"

1963 జూన్ 11 మంగళవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చవితి
చవితి : సా॥ 5-28
ఉత్తరాషాఢ : ఉ॥ 9-07
వర్జ్యం : మ॥ 1-13 నుంచి 2-51వరకు

* * *

1963 జూన్ 12 బుధవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి సా॥ 5-14
శ్రవణం : ఉ॥ 9-44
వర్జ్యం మ॥ 1 4 నుంచి 3 21వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పాక్ మిలిటరీ బడ్జెట్

రానున్న ఆర్థిక సంవత్సరంలో పాకిస్తాన్ ప్రభుత్వం తన ఆదాయంలో సగానికి సగాన్ని మిలిటరీ పద్దు క్రింద ఖర్చు చేయనున్నది ఆర్థిక మంత్రి శ్రీ షోయెబ్ తన కొత్త బడ్జెట్‌లో వేసిన అంచనా ప్రకారం 1963-64 సంవత్సరానికి పాక్ మిలిటరీ వ్యయం 112 కోట్ల రూపాయలు ఇది గత సంవత్సరపు మిలిటరీ వ్యయంకంటె పది కోట్లు ఎక్కువ.

ఇండియా రక్షణ వ్యయంతో పోల్చితే ఇది తక్కువే కావచ్చు. కాని ఈ మొత్తానికి అమెరికా, తదితర పశ్చిమ రాజ్యాలు, సియాటో, సెంటో మొదలైన పరస్పర రక్షణ ఒడంబడికల క్రింద పాకిస్తాన్‌కు అందజేస్తున్న ఆయుధ సామగ్రి సహాయాన్ని చేర్చాలి. ఈ సహాయం నిజానికి ఇంత అని ఖచ్చితంగా అధికారికంగా చెప్పలేకపోయినా అది నిజమే. కాని అది పాకిస్తాన్ తన బడ్జెట్ నుంచి తాను ఖర్చు చేస్తున్న మొత్తానికి సమానమని తెలియవస్తున్నది. ఈ అంచనా ప్రకారం పాకిస్తాన్ మిలిటరీ వ్యయం 1963-64 సంవత్సరానికి మొత్తం 224 కోట్లు కాగలదు ఇండియా, పాకిస్తాన్‌ల జన సంఖ్యలలో, వైశాల్యాలలో, బడ్జెట్ పరిమాణాలలో గల భేదాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు పాకిస్తాన్ మిలిటరీ వ్యయం చాలా ఎక్కువే ననడంలో సందేహం లేదు

ఈ యేడాది ఇండియా తన రక్షణ వ్యయాన్ని ఇది వరకెన్నడూ లేనంత మేరకు పెంచడానికి ఎత్తైక కారణం చైనా దురాక్రమణే. ఈ విపత్కర పరిస్థితి సంభవించని పక్షంలో ఇండియా తన బడ్జెట్‌లో అధిక భాగాన్ని మునుపటివలెనే అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించి వుండేది. మరి పాకిస్తాన్‌కు, దాని నాయకుల ప్రకటనల ప్రకారమే, ఇట్టి విపరీత పరిస్థితి ఏదీ సంభవించలేదే? చైనా నుంచి తమకెట్టి దురాక్రమణ భయం లేదని, అసలు చైనాకు దురాక్రమణ వాంఛ లేనే లేదని, అది తమకు మిత్ర దేశమని పాక్ నాయకులు పెక్కుసార్లు ప్రకటించడమే కాక, దానితో సరిహద్దు ఒడంబడికను సయితం స్థిరపరచుకొన్నారు.

పోతే, వాయవ్యాన ఆఫ్ఘనిస్తాన్‌తో పాకిస్తాన్‌కు కొంత కాలంగా పక్తూనిస్తాన్ ఉద్యమ సందర్భంలో విరోధం వుంది. దౌత్య సంబంధాల తెగతెంపుల వరకు వెళ్ళిన ఈ విరోధం ఇటీవల పెషావర్‌లో జరిగిన ఒడంబడికతో సయసిపోయినదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ప్రకటించారు. అంటే ఇరుగు పొరుగున గల రెండు రాజ్యాలతో ప్రస్తుతం పాకిస్తాన్‌కు స్నేహ సంబంధాలే వున్నాయన్న మాట.

అయినా, కొత్త బడ్జెట్‌లో సైనిక వ్యయాన్ని మరొక పది కోట్లు పెంచవలసిన అగత్యం పాకిస్తాన్‌కు ఎందుకు కలిగింది? పొరుగున వున్న మరొక రాజ్యంతో-ఇండియాతో-తనకు శత్రుత్వం కలదనేనా? దానితో ఎన్నటికైనా యుద్ధం తప్పదనేనా?

నిన్న యూనియన్ హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒక ప్రసంగంలో చెప్పినట్టు ఇటీవల కాశ్మీర్ చర్చలు విఫలమైన తర్వాత పాకిస్తాన్ ఇండియాపై విపరీతంగా విష ప్రచారం సాగిస్తున్నది; మిలిటరీ వ్యయాన్ని రెండింతలు పెంచింది. తమ సేనల యుద్ధ సన్నద్ధతను అధికం చేయడానికే సైనిక వ్యయాన్ని పెంచుతున్నట్టు పాక్ ఆర్థిక మంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు. పైకి పేర్కొనక పోయినా ఈ యుద్ధ సన్నద్ధత ఇండియాకు వ్యతిరేకం గానేనని ఊహించడం కష్టం కాదు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి గల శాంతియుత మార్గాలన్నిటిని పాకిస్తాన్ తిరస్కరించింది. పశ్చిమ రాజ్యాలు సూచించిన మధ్యవర్తిత్వాన్ని కూడా అది దాదాపు నిరాకరించినట్టే. ఇక యుద్ధ మొక్కటే మార్గాంతరమని అది తీర్మానించుకొన్నదేమో తెలియదు. ఏమైనా, పాకిస్తాన్ యుద్ధ సన్నద్ధతకు ఇండియా ఎన్నడూ జంకదు. కాశ్మీర్‌పై తన హక్కునుగాని, ఆ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనాలనే విధానాన్ని గాని ఎన్నడూ త్యజించదు.

శ్రీ కె. కె. షా యూరప్ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 10—అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె.కె. షా యూరప్‌లో పర్యటన జరిపే నిమిత్తం నేడు బయలుదేరి వెడుతున్నారు. ఆయన యుగోస్లావియా, బెల్జియం, జర్మనీ, ఇటలీ స్విట్జర్‌లెండు, బ్రిటన్‌లలో అరు వారాల పాటు పర్యటన జరుపుతారు. ఆయన తిరిగి జూలై 20 న న్యూఢిల్లీ వస్తారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 10— రాగల 24 గంటల వరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోను అక్కడక్కడ ఒక మోస్తరు వర్షంకాని, ఉరుములతో కూడినజల్లులు కాని పడవచ్చు.

ఇరాన్‌లో అల్లర్లకు విదేశం మద్దతు

ఈవిషయాన్ని రుజువుచేయగల పత్రాలను త్వరలో వెల్లడిచేయగలమని షా ప్రకటన

టెహరాన్, జూన్ 10—

టెహరాన్‌లోను, ఇరాన్‌లోని తదితర ముఖ్యపట్టణాలలోను గత వారంలో జరిగిన అల్లరుల ప్రేరేపణకు, కొనసాగింపుకు ఒక విదేశం గణనీయంగా ధనాన్ని ఖర్చుపెట్టినదని రుజువుచేసే పత్రాలను త్వరలోనే వెల్లడి చేయగలమని ఇరాన్ రాజు నిన్న ప్రకటించారు.

హుమదాన్‌వద్ద జరిగిన భూమి పంపిణీ ఉత్సవంలో షా అధ్యక్షోపన్యాసమిస్తూ దాడులలో పాల్గొన్నందుకు తమకు ఒక్కొక్కరికి 25 ఇరానియన్ నాణేలు ముట్టినవని అరెస్టయిన ప్రదర్శకులు కొంతమంది చెప్పారని చెప్పారు.

మతోన్మాదులు గత వారంలో జరిపిన చర్యలను ఆయన గర్హిస్తూ ఇవి ఇస్లామిక్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వున్నవనిఅన్నారు.

ఇరాన్ పురోగతిని ఎవరూ అడ్డుకొనజాలరని ఆయన ఉద్ఘాటించారు.

మతం, ఇస్లాంపేట ప్రదర్శకులు కొరలను ధ్వంసంచేశారని. భవనాలను లూటీ చేసి అగ్నికి ఆహుతి చేశారని ఆయన చెప్పారు.

ఇరాన్‌లో అధిక సంఖ్యాకులైన షైతీ ముస్లీంలు, షైతీ మతేతరులనుంచి ధనాన్ని తీసికొని తమ సొంత దేశంలోనే కల్లోలాలకు కారకులైనారని ఆయన అన్నారు.



చైనా దురాక్రమణ ప్రతిఘటనకు ఇండియాకు అమెరికా అందజేస్తున్న సహాయంలో భాగంగా పంపబడిన సి. 119 ట్రాన్స్‌పోర్టు విమానం. ఈ జూన్ నెలాఖరులోగా యిలాంటి 24 విమానాలు ఢిల్లీకి చేరగలవని భావిస్తున్నారు

మైసూరులో కాంగ్రెసు ఎన్నికలు

ఆరోపణలను ఖండిస్తూ శ్రీ కృష్ణప్ప ప్రకటన

బెంగుళూరు, జూన్ 10—కాంగ్రెసు సంస్థ ఎన్నికల సందర్భంలో వంతదార వర్గీయులను జారీ చేసినట్లు కొందరు చేసిన ఆరోపణలను మైసూరు రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప మొన్న ఖండించారు.

శ్రీ ఎన్. తన్నయ్య గృహంలో జరిగిన పత్రికా గోష్ఠిలో రాజకీయ కారణాలపై వంతదార వర్తకులకు వర్గీట్లు యిచ్చినట్లు శ్రీ టి. సుబ్రహ్మణ్యం ఆరోపించారని, ఇది కేవలం అబద్ధ కల్పన అని శ్రీ కృష్ణప్ప అన్నారు.

పరిస్థితులు చక్కబడుతున్న సమయంలో క్లిష్టమైన వంతదార వరపరా పరిస్థితిని తమ రాజకీయ స్వప్రయోజనాలకు వినియోగించుకొనడానికి కొందరు మిత్రులు ప్రయత్నించడం దురదృష్ట కరమని ఆయన ప్రకటించారు.

దులియాజాన్ పెట్రోల్ గనులు

ప్రధాని నెహ్రూ సందర్శన

దిబ్రూగఢ్, జూన్ 10— ప్రధాని నెహ్రూ తేజ్‌పూర్ నుంచి నిన్న ఇక్కడకు రాగానే దులియాజాన్ పట్టణంవెళ్ళి అక్కడి పెట్రోల్ గనులను పరిశీలించారు. అస్సాం ముఖ్యమంత్రి, గవర్నర్, ఆయిల్ ఇండియా జనరల్ మేనేజర్ ప్రభృతులు ఆయన వెంట వున్నారు.

నహోర్‌కాటియా గనులను కూడా సందర్శించి అక్కడి పెట్రోల్ గనుల త్రవ్వకాన్ని, పెట్రోల్ ఉత్పత్తిని ఆయన పరిశీలించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తుపానువల్ల 11,942 మంది మృతి

చిటగాంగ్ జూన్ 10—మే 19 వ తేదీన తూర్పు పాకిస్తాన్‌లో సంభవించిన తుపాను వల్ల 11,942 మంది మృతిచెందడం గాని తప్పిపోవడంగాని జరిగినదని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ శ్రీ అబ్దుల్ మొయ్యీమ్ ఖాన్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

మలేసియా సమాఖ్యపై మనిలా చర్చలలో పురోగతి సాధన

—ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి ప్రకటన

మనిలా, జూన్ 10—

మలేసియా సమాఖ్య ఏర్పాటును గురించి ఇండోనీసియా, మలయా విదేశాంగ మంత్రులతో తాను జరుపుతున్న చర్చలలో పురోగతిని సాధించామని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ ఇమాన్యుయెల్ పీలెజ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

మూడు దేశాల విదేశాంగమంత్రులమధ్య నాలుగుగంటలసేపు ఇష్టాగోష్ఠి చర్చలు జరిగిన తర్వాత శ్రీ పీలెజ్ విలేకరులతో మాట్లాడుతూ, తాము ముఖ్యరూపు ఒకటి అభిప్రాయాలనుబట్టి తెలిసికొన్నామని, దర్శనపురోగతిలో వున్నదని, సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించగలమని తాము ఆశిస్తున్నామని అన్నారు.

మలేసియా సమాఖ్య ప్రతిపాదన ఫలితంగా ఆగ్నేసియాలో ఉత్పన్నమైన ఉద్రిక్తతను సడలించే నిమిత్తం శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుకై మార్గాన్ని సుగమం చేయడానికి జరిగిన ఈ చర్చలలో ఇండోనీసియా విదేశాంగ మంత్రి శ్రీ సుబాంద్రియో, మలయా తన ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్‌తరఫున పాల్గొన్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ:

బి. ఇ. (ఓల్డ్ రెగ్యులేషన్స్) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 10— 1963 మార్చి-ఏప్రిల్ నెలలలో ఆంధ్రా యూనివర్శిటీవారు నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినట్టు రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

బి. ఇ.(ఓల్డ్ రెగ్యులేషన్స్) పార్టు | సివిల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 937 41 43 44 46 47 48 49 57 64 71 72 73 74 81 82 83 85 86 89 91 95 96 1003 04 06 07 13 14 18 19 20

మేథమెటిక్స్: 938 59 60 61 63 66 77 84 97 98 1000 1 10 12 15 17 24 25

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ i: 935 59 60 61 63 68 77 84 97 98 1000 1 12 15 26

హైడ్రాలిక్స్: 935 38 59 60 61 63 84 98 1000 10 12.

జియాలజీ: 935 38 59 60 61 63 66 77 84 97 98 1001 10 15 17 24.

సివిల్ ఇంజనీరింగ్ i: 935 38 59 60 61 63 77 84 97 98 1000 01 10 12 15.

సివిల్ ఇంజనీరింగ్ ii: 935 59 60 61 63 77 84 93 97 98 1000 01 10 12 15 17.

సర్వేయింగ్ i: 935 38 65 77 84 93 97 98 1000 01 10 12 15 21 22 23 24 26.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్. డిజైన్ అండ్ డ్రాయింగ్ i: 935 38 59 60 61 63 68 69 70 77 93 1000 10 12 15 17.

ఎస్టిమేటింగ్. క్వాంటిటీ, సర్వేయింగ్ స్పెసిఫికేషన్స్: 935 38 59 60 61 63 66 67 68 69 77 84 93 97 98 1000 01 10 12 15 17 24 26

962 978 నంబర్లు గల అభ్యర్థుల పరిణామాల తర్వాత ప్రకటిస్తారు.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 1027 28 29 30 31 32 35 38 39 40 42 43 44 46 47 48 49 50 51 52 53 54 56 59 60 61 75 76 77 78 80 81 82 83 84 85 86 88 89 90 92 93 94 95 97 98 99

మేథమెటిక్స్: 1033 45 57 91 1100 1101

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ i: 1033 45 57 64 91 1101

హైడ్రాలిక్స్: 1033 45 57 64 79 91 1101

మెకానికల్ టెక్నాలజీ i: 1033 45 57 64 79 91 1100 1101

ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ i: 1033 64 68 69 71 79 1101 1102

ఎలక్ట్రికల్ మెషినరీ i: 1057 1079 1091

మెటలర్జీ: 1033 45 57 64 69 70 79 91 1100 1101

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్, అడ్మినిస్ట్రేషన్: 1045 57 79 91 1100 1101

ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ i: 1033 45 57 64 79 91 1100 1101

వర్క్‌షాప్ i: 1033 45 57 64 79 91 1100 1101.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 1103 నుంచి 8 10 నుంచి 17 19 20 22 23 24 26 28 నుంచి 31 33 నుంచి 40 42 44 45 47 48 49 52 55 56 58 59 61 నుంచి 66 68 నుంచి 72 75 76 78 79 80 83 84

మేథమెటిక్స్: లేదు

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ i: 1163 54 57 86

హైడ్రాలిక్స్: 1167 మాత్రమే.

హీట్ ఇంజన్స్ i: 1167 మాత్రమే.

థియరీ ఆఫ్ మెషిన్స్ i: 1153 1157.

ఫ్యూయల్స్‌గాస్ ప్లాంట్స్, బాయిలర్స్: 1157 మాత్రమే.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ i: 1157 మాత్రమే

మెటలర్జీ: 1153 1154 1157.

మెషిన్ డ్రాయింగ్ డిజైన్ 1: 1153 1157

వర్క్‌షాప్ i: 1157 మాత్రమే.

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడుతాయి: 1160 1174 81 82

టెలి-కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 1189 90 92 94 నుంచి 97 99 1200 1 2.

మేథమెటిక్స్: 1187 91 1203.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ 1: 1187 91 1203.

ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ i: 1187 1203 1204

మెకానికల్ టెక్నాలజీ i: 1187 1191

ఎలక్ట్రికల్ టెక్నాలజీ i: 1187 1191 1205

వైర్ కమ్యూనికేషన్ i (టెలిగ్రఫీ): 1191 1203

మెటలర్జీ: 1187 1191 1203

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్: 1187 1191 1203

ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ i: 1187 1191 1203

వర్క్‌షాప్ i: 1187 1191 1203

పార్టు || సివిల్ ఇంజనీరింగ్

ఫస్ట్ క్లాస్ (ఆనర్స్): 1215 16 22 31 నుంచి 34 38 39 41 43 54 59 62 63 64 73 85 93 95 98 1301

సెకండ్ క్లాస్: 1206 9 19 20 23 50 53 78 81 83 84 86 97 1300 2 6

సెకండ్ క్లాస్: 1207 8 10 నుంచి 14 18 21 24 నుంచి 29 35 36 37 42 45 46 48 49 52 55 57 58 61 68 71 74 87 92 94 96 1304 5 8

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ II: 1256 77 99

హైడ్రాలిక్స్, హైడ్రాలిక్ మెషినరీ: 1217 40 44 51 56 65 70 77 91 99

సర్వేయింగ్ II: 1217 40 44 51 56 65 70 77 99

ఇరిగేషన్: 1217 40 44 51 56 65 70 77 91 99 1309

కాంక్రీట్ ఇంజనీరింగ్: 1217 40 44 51 56 65 70 77 91 99 1309

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్: 1217 40 44 51 56 65 70 91

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ — డిజైన్ — డ్రాయింగ్ ii: 1217 40 44 51 56 65 70 77 91 99

డిజైన్, డ్రాయింగ్ (ఇరిగేషన్, కాంక్రీట్ ఇంజనీరింగ్): 1217 40 44 51 70 77 91 99

ప్రాజెక్టు: 1217 40 44 51 56 65 70 77 91 99

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 1230 60 66 67 69 72 75 76 79 80 82 88 1307

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

ఫస్ట్‌క్లాస్ (ఆనర్స్): 1314 16 నుంచి 19 21 22 25 36 39 43 45 48 49 50 52 54 57 58 60 63 70 71 72 74 78 79 81 82 85 89 90 92 94 96

ఫస్ట్‌క్లాస్: 1310 11 13 23 24 28 34 41 47 51 55 64 65 69 77 83 84 87 93

సెకండ్‌క్లాస్: 1312 15 20 27 29 40 42 48 61 62 75 88 95

మెకానికల్ టెక్నాలజీ ii: 1314 56 73 80 91

హైడ్రాలిక్ మెషినరీ: 1330 31 44 56.

ఎలక్ట్రికల్ మెషినరీ ii: 1330 31 44 56 73 91

ఎలక్ట్రికల్ పవర్ i: 1330 31 44 56 73 80 91

ఎలక్ట్రికల్ పవర్ ii: 1373 80 91

వాటర్ పవర్ ఇంజనీరింగ్: 1330 31 44 56 73 80 91

ఎలక్ట్రికల్ మెజర్మెంట్స్‌లో ఉత్తీర్ణులు: 1344 56 73 80 91

ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ ii లో ఉత్తీర్ణులు: 1331 44 56 73 80 91

ఎలక్ట్రికల్ డిజైన్సు డ్రాయింగ్ ii లో ఉత్తీర్ణులు: 1330 31 44 73 80 91

వర్క్‌షాప్ ii లో ఉత్తీర్ణులు: 1330 31 44 56 73 80 91

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తదుపరి ప్రకటిస్తారు:

1332 76 86

బి. ఇ. డిగ్రీ (మెకానికల్) గల అభ్యర్థులు అదనంగా ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌శాఖ పరీక్షకు హాజరవడానికి వున్న పదుపాయాన్ని అనుసరించి ఒకేఒక అభ్యర్థి నమోదు చేయించుకొని, పరీక్షకు హాజరు కాలేదు.

బి. ఇ. డిగ్రీ (టెలికమ్యూనికేషన్స్)గల అభ్యర్థులు అదనంగా ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌శాఖ పరీక్షకు హాజరవడానికి వున్న పదుపాయాన్ని అనుసరించి నమోదు అయిన ఒకేఒక అభ్యర్థి (నెం. 1063, 1367) ప్రథమ శ్రేణి (ఆనర్స్)లో ఉత్తీర్ణుడయ్యారు.

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణిలో (ఆనర్స్) ఉత్తీర్ణులయిన అభ్యర్థులు: 1398 99 1405 07 11 12 14 16 21 24 29 33 35 37 39 44 48 53 58 59 61 62 64 68 72 74 75 77 79 80 నుంచి 84

ప్రథమ శ్రేణి: 1403 13 15 19 20 22 26 34 36 38 43 45 47 50 54 60 63 67 69 73

ద్వితీయ శ్రేణి: 1397 1402 08 09 10 18 32 41 42 46 49 51 52 85

హైడ్రాలిక్ మెషినరీలో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 57 66 70

మీట్ ఇంజనీరింగ్ II లో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 57 66 76 78

ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 57 66 76 78.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ II లో ఉత్తీర్ణులు: 1431 40 57 78.

వర్క్‌షాప్ ప్రాక్టీస్, మెషిన్‌టూల్స్‌లో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 57 66 76 78.

థీరీ ఆఫ్ మెషిన్స్ II లో ఉత్తీర్ణులు: 1431 55 57 66 76 78.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్‌లో ఉత్తీర్ణులు: 1404 40 55 57 66 76 78

ఆప్లైడ్ ఎలక్ట్రానిక్స్‌లో ఉత్తీర్ణులు: 1404 31 40 55 57 66 76 78

డిజైనింగ్ డ్రాయింగ్ ii లో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 68 76 78.

వర్క్‌షాప్ ii లో ఉత్తీర్ణులు: 1404 23 31 40 55 57 66 76 78.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తదుపరి ప్రకటించబడగలవు:

1401 25 65 70 71.

1486 వ నెంబరు అభ్యర్థి ఫలితం నిలిపివేయబడినది.

టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణి (ఆనర్స్‌లో) ఉత్తీర్ణులు: 1490 98 94

ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు: 1487 88

ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు: 1489 మాత్రమే

పోస్ట్ ఆఫ్ మెజర్మెంట్స్‌లో ఉత్తీర్ణులు: 1491 మాత్రమే

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ ii లో ఉత్తీర్ణులు: 1497 98.

రేడియో కమ్యూనికేషన్స్ i లో ఉత్తీర్ణులు: 1491 మాత్రమే.

రేడియో కమ్యూనికేషన్స్ ii లో ఉత్తీర్ణులు: 1491 మాత్రమే

వైర్ కమ్యూనికేషన్ (టెలిఫోనీ) లో ఉత్తీర్ణులు: 1496 97.

కమ్యూనికేషన్ డిజైన్, డ్రాయింగ్‌లో ఉత్తీర్ణులు: లేదు.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ ii లో ఉత్తీర్ణులు: లేదు.

ట్రాన్స్‌మిషన్ వర్క్‌షాప్స్‌లో ఉత్తీర్ణులు: 1491 మాత్రమే.

అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్‌లో ఉత్తీర్ణులు: 1491 97.

వర్క్‌షాప్‌లో ii లో ఉత్తీర్ణులు: 1491 మాత్రమే.

మనవి

న్యూస్ ప్రింట్ ఇబ్బందుల కారణంగా నేడు కూడా పేజీలు పెంచి ప్రచురించవలసి వచ్చినందుకు మన్నించవలసిందిగా పాఠకులకు మనవి. ఈ కారణానే నేడు "వచనావళి" శీర్షికను ప్రచురించలేకపోతున్నాము.

—ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

భారత భూభాగంలో అక్రమ ప్రవేశం

ఇద్దరు పాక్ పౌరుల అరెస్టు: 20 పశువుల స్వాధీనం

కలకత్తా జూన్ 10— నదియా జిల్లాలోని లాల్‌బజార్ గ్రామంవద్ద భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు సాయుధులైన ఇద్దరు పాకిస్తానీయులను అరెస్టు చేశారు.

ఈ సందర్భంలోనే 20 పశువులనుకూడా మొన్న స్వాధీనం చేసికొన్నారు

ఈ విషయాన్ని నిన్నరాత్రి ఇక్కడ పోలీసులు తెలియజేశారు.

దాదాపు ఏడుగురు పాకిస్తానీయులు సరిహద్దుదాటి ఇండియా భూభాగంలోని పరిచేలలోకి వందల కొలది పశువులను తోలి మేపుతుండగా స్థానిక ప్రజలు, సరిహద్దు పోలీసులు వారిని తరిమివేశారని. ఇద్దరు పాకిస్తానీయులు పట్టుబడినారని 20 పశువులను స్వాధీనం చేసికొన్నారని పోలీసులు తెలిపారు.

అమెరికన్ పర్వతారోహణ బృందం

ఇట్టా నగర్, జూన్ 10 — ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన అమెరికన్ పర్వతారోహణ బృందం సభ్యులు ఇక్కడకు 26 మైళ్ళ దూరంలోవున్న జనేపాకు ఓన్ ఉదయం తిరిగి వచ్చారు. వారు అక్కడ నుంచి అడ్డంబండూకు వస్తారు.

నేపాల్‌లోని అమెరికా రాయబారి శ్రీ హెన్రీ పైటెన్స్ ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు. పర్వతారోహణకో మంచు కాలుకు గురయిన లూథర్ జెర్‌స్టాడ్ ప్రస్తుతం బాగానే వున్నారు

"స్వతంత్రపార్టీతో చేతులు కలిపే ప్రశ్నే లేదు"

సోషలిస్టు విధానాలను వ్యతిరేకించేవారితో పొత్తు కుదరదని ఎన్. జి. గోరే స్పష్టీకరణ

భోపాల్, జూన్ 10 —

స్వతంత్రపార్టీ, భారతీయ జనసంఘంలతో తమ పార్టీ చేతులు కలిపే ప్రశ్నేలేదని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. జి. గోరే నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

సోషలిస్టు విధానాలను వ్యతిరేకించే అభివృద్ధి నిరోధక వర్గంతో ప్రజాసోషలిస్టు పార్టీ చేతులు కలిపినట్లయితే, చైనా సవాలును ఎదుర్కొనగలమన్న దృఢవిశ్వాసం ప్రజలలో కలిగివుందే కాదని ఆయన చెప్పారు.

ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ మహాసభలో దేశంలో రాజకీయ పరిస్థితిపై అధికార దుస్సాయాలా తీర్మానాన్ని ఆయన ప్రవేశపెట్టారు.

అంతకుముందు ఈ తీర్మానాన్ని పి. ఎస్. పి జాతీయ కార్యవర్గం ఆమోదించింది.

ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులు ఈ అధికార తీర్మానానికి 41 సవరణలు ప్రతిపాదించారు.

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ ప్రతిపాదించిన పెద్ద సవరణను ప్రత్యేక తీర్మానంగా పరిగణించాలని, పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆలోక్ మెహతా ఆదేశించారు.

అధికారంలో వున్నపార్టీ అసమర్థత దానితప్పుడు విధానాలవల్ల అభివృద్ధి నిరోధక శక్తులు విజృంభించి, ప్రజలకు బాధ్యమైన ఆర్థికాభివృద్ధి, ఆదేశ విధానాన్ని తీవ్రంగా ప్రతిఘటించడానికి అవకాశం కలిగిస్తున్నదని, ఈ కారణంవల్లనే ప్రస్తుత క్లిష్టస్థితి ఏర్పడిందని ఈ అధికార తీర్మానంలో తెలియజేయబడింది.

ఈ సమయంలో అధికార పార్టీని ప్రతిఘటించగల సమర్థవంతమైన ప్రతిపక్షం అవసరమని ఇది పేర్కొన్నది.

దేశభద్రత, సోషలిస్టు సిద్ధాంతాల పరిరక్షణకు, పరిపాలనా, ప్రజా జీవనంలో స్వశక్తి నెలకొల్పడానికి ఈ సవాలును ఎదుర్కొనే సమర్థత సంపాదించడానికి పి ఎస్ పి ప్రయత్నించాలని ఈ తీర్మానం సూచించింది.

ఈ లక్ష్యసాధనకై ఈ క్రింది కీలక పాతికడికై పోరాటానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ఈ తీర్మానం పిలుపు నిచ్చింది.

కిత్యావసర వస్తువులధరలతగ్గింపు, వ్యవసాయోత్పత్తులకు సక్రమ ధరల నిర్ణయం, ముఖ్యంగా ఎగుమతులకు ప్రోత్సాహకాలతో పన్నుల పద్ధతి, కార్యక్రమాలు ద్వారా ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడం, ఆర్థిక అసమానత్వాలు తగ్గించడానికై ఆదాయంపై పరిమితి విధించడం, ఆర్థిక లాభార్జనవదులు, బ్లాక్ మార్కెట్‌దార్లు, జాతీయ వ్యతిరేక శక్తులపై తీవ్రచర్యలు తీసికొనడం, ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వం నిర్వహించడం, పంచవర్ష పరిక్రమలు జాతీయకరణ, భూ సంస్కరణలను సమర్థవంతంగా అమలు జరపడం, ప్రివీ పర్సులను రద్దు చేయడం, పరిపాలనావ్యయం, వివిధ కార్యక్రమాలలో దబాలా తగ్గింపు.

శ్రీ గోరే ఈ సందర్భంలో మాట్లాడుతూ, స్వతంత్రపార్టీ జనసంఘంతో తాము కలిసినట్లయితే కాంగ్రెసును పడగొట్టవచ్చునని, అయితే ఇది చైనీస్ సవాలును ఎదుర్కొనడానికి ఏ విధంగాను కొరుకదగదని చెప్పారు.

ఈ పరిస్థితులలో ప్రజలే సవాలును ఎదుర్కొనడానికి సిద్ధం కావాలని, సమాజంలో సాంఘిక ఆర్థిక సమానత్వాన్ని పొందగలమన్న విశ్వాసాన్ని మనం ప్రజలలో కలుగ చేయాలని ఆయన అన్నాడు.

దేశంలోని సోషలిస్టు శక్తులు కూడా చైనీస్ సవాలును ఎదుర్కొనడానికి సవరులు సమీకరించడంలో సఫలమైనప్పుడు విషయాన్ని పి ఎస్. పి. ప్రధాన కార్యదర్శి అంగీకరించారు.

చైనీస్ సవాలును ఎదుర్కొనడంలో తన కర్తవ్య నిర్వహణలో విఫలురాలైనదని కాంగ్రెసును ఏమార్చే సమయంలో వాస్తవాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలని ఆయన చెప్పారు.

స్వతంత్ర పార్టీ, జనసంఘంతో సమైక్యంపై డాక్టర్ రామమనోహర్ లోహియా వ్యక్తపరచిన అభిప్రాయాలను గురించి అయన ప్రస్తావిస్తూ, ఆయన 'విచిత్రాతి విచిత్రాయాలేమీ' వ్యక్తి అని అన్నారు.

జనస

మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణం

నాసిక్‌వద్ద స్థలం పరిశీలన

నాసిక్, జూన్ 9— మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణానికి తలపెట్టిన ఒఝార్ గ్రామాన్ని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న సందర్శించారు.

ఈ గ్రామం ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో వున్నది. శ్రీ చవాన్ పౌర రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, రక్షణ, ఆర్థిక సమన్వయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎన్. కన్నమ్‌వార్ ప్రభృతులు కూడా వున్నారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై విమానశాఖ కమోడోర్ బి ఎం. భరద్వాజతో శ్రీ చవాన్ చర్చించారు.

మిగ్ విమానాల ఇంజన్ల ఫ్యాక్టరీని ఒరిస్సాలోని కోరాపుట్‌లో నిర్మించ తలపెట్టారు.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణానికి తీసుకునే స్థలానికి బదులు పష్టవరిహారం చెల్లించే విషయంలో రాష్ట్రప్రభుత్వం సానుభూతితో వ్యవహరించగలదని ఒఝార్ గ్రామస్థులకు హామీ ఇస్తారు.

జమాయత్ ఉల్‌ఉలేమా, హింద్ 21 వ సమావేశం జూన్ 7వ తేదీ రాత్రి మీరట్‌లో ప్రారంభమైంది.

వర్గీకృత ప్రకటనలు

EDUCATIONAL

పి. బి. ఎస్. కళాశాల, విదుర్రోలు

పునః ప్రారంభం 17-6-1963 వ తేదీ ప్రకృతి సౌందర్యంలో గ్రామీణ సంస్థ. పి యు.సి; బి.ఎ; బి ఎస్సి; మరియు బి.కాం. లలో దాదాపు అన్ని సబ్జక్టులతో మరియు కాంబినేషన్‌లతో శాశ్వతంగా అనుబంధింపబడినది. అవసరమైనచో అదనపు ట్యూషన్ ఏర్పాటు చేయబడును. అందుబాటైన వ్యయంలో హాస్టల్ వసతి గలదు.

ఎన్. సి. సి. శిక్షణ సౌకర్యం వున్నది.

గత పరీక్ష ఫలితాలు.

పి. యు. సి.లో కృతార్థులు : పార్టు i 50% పార్ట్ ii 76%; పార్ట్ iii 68%, పూర్తి కృతార్థులు 51%.

మూడేండ్ల డిగ్రీలో కృతార్థులు :

పార్టు i బి. ఎ., బి. ఎస్. సి. (మొత్తం)	70%
బి. ఎ., ఇంగ్లీషు మరియు తెలుగు	100%
పార్టు ii బి. ఎ., ...	100%
డిటో బి.-కాం.	100%
డిటో బి. ఎస్. సి.	68%

ప్రవేశములు 10-6-1963 తేదీ నుంచి జరుగును. రూపాయి వంపిన ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు పత్రాలు పొందగలరు. వెంటనే దరఖాస్తు చేయండి.

సెక్రటరీ మరియు కరస్పాండెంట్.

EDUCATIONAL

శ్రీ చివుకుల శ్రీరామశర్మ కళాశాల

ఒంగోలు (గుంటూరు జిల్లా)

కళాశాల 1963 జూన్ 17 వ తేదీన తెరవబడును. ఈ దిగువ కోర్సులకు విద్యార్థులు చేర్చుకొనబడుదురు.

ప్రీ యూనివర్సిటీ

పార్టు i-ఇంగ్లీషు

పార్టు ii-తెలుగు లేక హిందీ లేక సంస్కృతము

పార్టు iii-గ్రూపు "ఎ" లెక్కలు. ఫిజికల్ సైన్సు. బయోలాజికల్ సైన్సు. గ్రూపు "బి" లెక్కలు, లాజిక్, ఇండియన్ హిస్టరీ, పిజిక్స్. ఎకనామిక్సు, అకౌంట్సు, జాగ్రఫీ.

(ప్రతి విద్యార్థి గ్రూపు "ఎ" నుండిగాని గ్రూపు "బి" నుండిగాని రెండు సబ్జక్టులు తీసికొనవలయును)

బి. ఏ.

పార్టు i (a) ఇంగ్లీషు

(b) తెలుగు లేక హిందీ లేక సంస్కృతము

(c) జనరల్ ఎడ్యుకేషన్

పార్టు ii లెక్కలు (కోర్సు i). లెక్కలు (కోర్సు ii). ఎకనామిక్సు, పాలిటిక్స్, హిస్టరీ, ఫిలాసఫీ, అడ్వాన్సుడు తెలుగు (మూడునబ్జక్టు తీసికొనవలయును)

బి. యస్సి.

పార్టు i (a) ఇంగ్లీషు

(b) తెలుగు లేక హిందీ లేక సంస్కృతము

(c) జనరల్ ఎడ్యుకేషన్

పార్టు ii (a) లెక్కలు (కోర్సు i). లెక్కలు (కోర్సు ii). ఫిజిక్సు

(b) లెక్కలు (కోర్సు i). ఫిజిక్సు, కెమిస్ట్రీ (కెమిస్ట్రీలో అప్లికేషన్ ఇవ్వబడినచో)

బి. కామ్.

పార్టు i(a) ఇంగ్లీషు

(b) హిందీ

(c) జనరల్ ఎడ్యుకేషన్

పార్టు ii స్పెషల్ సబ్జక్టు "సెక్రటేరియల్ ప్రాక్టీసు"

మూడురూపాయలు ప్రిన్సిపాల్‌కు పంపిన అప్లికేషన్ ఫారము ప్రాస్పెక్టస్‌తో పంపబడును.

ప్రిన్సిపాల్.

దేశ సరిహద్దుల రక్షణకు తీవ్రకృషి

అన్నివిధాలా జరుగగలదని దిబ్రూఘర్ సభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

దిబ్రూఘర్, జూన్ 9—

ఇండియాకు ఎప్పుడు దురాక్రమణ తలంపు లేదని కాని ఎట్టి పరిస్థితులోనైనా తన సరిహద్దులను కాపాడుకుని తీరుతుందని ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

"మనది శాంతి మార్గాన్ని అనుసరించే దేశమని ప్రపంచానికి మనిదికమే. ఆ విధంగానేమనం శాంతియుత సహజీవన విధానాన్ని అవలంబిస్తున్నామని కూడా ప్రపంచానికి తెలుసు" అన ఆయన చెప్పారు.

నేడిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఇంకా ఇలా వివరించారు:

"ఆసియాలో పెద్దదైన ఇండియా, చైనాలు సరిహద్దు సమస్యపై తగవులాడుకోవడం విచారకరం. ఈ వివాదం ఉభయ దేశాలకు క్షేమకరం కాదు.

"మన ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకొనడానికి దేశం సుసంఘటితం కావడమే గాక, ఆర్థికంగా బలపడవలసి వుంది.

"మన దేశం స్వాతంత్ర్యాన్ని సాధించిన తర్వాత పంతవర్ష ప్రణాళికల ద్వారా గణనీయమైన అభివృద్ధిని సాధించింది. అనేక వ్యవసాయక, పారిశ్రామిక సంస్థల స్థాపన ద్వారా దేశ ప్రతిష్ఠ ఇనుమడించింది. అయినా ఈ అభివృద్ధి ఎంత మాత్రం సరిపోదు. ఇంకా ముందుకు పోవలసిన అవసరం వున్నది.

"మన దేశానికి అపారమైన అంగబలం వున్నది. ఈ అంగబలాన్ని ప్రణాళికల నిర్వహణద్వారా సముచితంగా వినియోగించుకొనాలి."

శ్రీ నెహ్రూ అంతకుముందు అస్సాంలో కొత్తగా నిర్మాణమైన పెట్రోలు గనుల కార్మిక వాడదులియాఘాన్‌ను సందర్శించారు. ఈ పట్టణం ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో వున్నది.

నూలు వస్త్రాల ధరలు

పెంచడం సబబుకాదని

సికిందరాబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుని వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 10 — నూలు వస్త్రాల ధరలను మరింతగా హెచ్చించాలని నూలు మిల్లుల సమాఖ్య నిర్ణయించడం సహేతుకం కాదని, ఈ చర్యమూలంగా ఇప్పటికే అధిక ధరలు, అత్యయిక పరిస్థితి దృష్ట్యా అదనపు భారాన్ని వహిస్తున్న సామాన్య మానవుని పై మరింతగ భారాన్ని మోపడం జరుగుతుందని సికిందరాబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సోమా వెంకటేశ్వరరావు నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మిల్లులు ఆయా అదనపు లాభాలను విడిచిపెట్టుకోవచ్చునని, అంతమాత్రాన నష్టం రాదని. దేశ ప్రయోజనాల దృష్ట్యా లాభాల పరిమితి స్థాయిలో పొందవచ్చునని ఆయన వివరించారు.

నూలు వస్త్రాల ధరలను పెంచడం సమంజసం కాదని, మిల్లుల అధిక లాభార్జనను అనుమతించరాదని ఆయన అభ్యర్థించారు.

ధరవరలు

బి యి యస్ మార్కెట్

విజయవాడ, జూన్ 10 —

వెండి 1 కిలో గ్రాం	225-00
,, 10 గ్రాం	2 30

ధాన్యం

పాత అక్కుళ్ళు ధాన్యం 75 కి. కిలో	27-00
కొత్తది	26-00
పాతఅక్కుళ్ళు బియ్యం 100 కి. కిలో	57-00
కొత్త అక్కుళ్ళు ,, 100 కి. కిలో	54-00
పాత యస్. కె. కె. ధాన్యం ,,	29-00
పాత 24 నెంబరు ధాన్యం ,, 33-00	34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 ,, బుగల	25-75
పాత యస్. కె. కె. ,, 100 కి.	62-00
పాత నెంబర్లు ,, 100 కి.	75-00

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో కొత్తది	175-00
పాతది	215-00
రాజమండ్రిలో కొత్తది	155-00
పాతది	190-00
తణుకులో కొత్తది బియ్యం	155-00
నంబరు	190-00
బుట్టాయగూడెంలో కొత్తది	155-00
పాతది	195-00

టొంకాలు మార్కెట్

అనకాపల్లి	82-25
కేసలింగ	128.75
అనపగొండలు	96.19
సత్తి గుండలు	104 00

మైసూరులో కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు

సక్రమంగా జరగలేదని ఆరోపణ

బెంగుళూరు, జూన్ 9 — మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్ప మాజీ మైసూరు మంత్రి శ్రీ టి సుబ్రహ్మణ్య గారలు నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఇటీవల మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి, జిల్లా కాంగ్రెస్ సంఘాలకు నిర్వహించబడిన ఎన్నికలలో చాలా అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు.

పెక్కుమంది పాత కాంగ్రెస్ వాదులను బయటకు పంపి వేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్‌లోని కొందరు యత్నిస్తున్నట్టు తమకు కనిపిస్తున్నదని వారన్నారు.

ఈ పరిస్థితిని పరిశీలించి, ముందు తీసికొనవలసిన చర్యను నిర్ణయించడానికై పాత కాంగ్రెస్‌వాదుల సదస్సు ఒకటి ఏర్పాటు చేయాలని సంకల్పించబడ్డు వారు తెలిపారు.

కాంగ్రెస్ సంస్థలో సుస్థిరత్వాన్ని, పవిత్రతను కాపాడడానికే ఈ సదస్సును ఏర్పాటు చేయనున్నట్టు వారుపేర్కొన్నారు ఎన్నికలలో ఓటర్లకు, వారి బంధువులకు ముఖ్యంగా పంచిదార పర్మిట్లు యివ్వబడినవని కూడా వీరు ఆరోపించారు.

గ్రామీణ ప్రజలకు సాంకేతిక శిక్షణ

అవసరమని శ్రీ చవాన్ ఉద్బోధ

నాసిక్, జూన్ 9—విదేశ దురాక్రమణ నుంచి దేశాన్ని రక్షించడానికి రైతులు తమ పిల్లలు సాంకేతిక శిక్షణ పొందేటట్టు శ్రద్ధ వహించడం అవసరమని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఉద్బోధించారు

శ్రీ చవాన్ నిన్న నిఫాడ్ తాలూకాలోని పి పలాస్ గ్రామంలో సహకార చక్కెర ఫాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

మన ఉత్పత్తిలో శాస్త్ర సాంకేతిక రంగాలు గణనీయంగా అభివృద్ధి సాధించేలా చక్కలో జాతీయ సంపదను ఇనుమడింపజేయడం సాధ్యపడదని చెప్పారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్ కన్నమ్‌వార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 14 సహకార చక్కెర ఫ్యాక్టరీలు నిర్మాణంలో కలవని చెప్పారు.

సహకార పరపతి సంఘాల అభివృద్ధి

పరిశీలనకు కేంద్రంచే ప్రత్యేక సంఘం నియామకం

న్యూఢిల్లీ, జూన్ 9—వ్యవసాయేతర రంగంలో గల సహకార పరపతి సంఘాల సత్వర పురోభివృద్ధికి తీసుకొనదగు చర్యలపై తగు సూచనలు చేసే నిమిత్తం కేంద్ర సహకారాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ పరిశీలన సంఘాన్ని నియమించింది.

ఈ పరిశీలన సంఘానికి గిర్ధామ్ (బొంబాయి)లోని సరస్వతి కో-ఆపరేటివ్ బ్యాంకికి చెందిన శ్రీ వి. పి. వార్డే అధ్యక్షులుగా వుంటారు

ఈ సహకార పరపతి సంఘాల నిర్మాణం నిర్వహణ, సమస్యలను, ఇవి సత్వరంగాను, క్రమబద్ధంగాను అభివృద్ధి చెందడానికై గైకొనవలసిన చర్యలను గురించి ఈ సంఘం పరిశీలించి తగు సూచనలు చేస్తుంది.

మూడవ, నాల్గవ ప్రణాళికలలో ఈ సహకార పరపతి సంఘాల నిర్వహణ కార్యక్రమంపై కూడా తగు సూచనలు చేస్తుంది.

"ఇక బంగారాన్ని దాయడం నిష్ప్రయోజనం"

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ హెచ్చరిక

14 క్యారట్ల ఆభరణాలను ఎక్కువ ధరకు కొనవద్దని ప్రజలకు సూచన

మద్రాసు, జూన్ 9—

దేశంలో ఇంకా బంగారం నిల్వలు కలవని, దీనివల్ల దాచిన వారికి ఎట్టి ప్రయోజనం లేదని, మరికొంత కాలానికైనా వారు ఈ విషయాన్ని అనుభవం ద్వారా గుర్తించ గలరని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ హెచ్చరించారు.

శ్రీ మురార్జీ దేశాయ్ గత రెండు రోజులుగా ఇక్కడ వున్నారు. ఆయన నేడిక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెడుతున్న సందర్భంలో విమానాశ్రయం వద్ద పత్రికల వారితో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

బంగారం కంట్రోలు నిబంధనలు విజయవంతమైనవని. ఇకముందుకూడా ఈ విధానం విజయవంతంగానే కొనసాగ గలదని ఆయన చెప్పారు.

నిలేకరుల ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, దేశంలో బంగారాన్ని శుద్ధిచేసే ఫ్యాక్టరీలు నెలకొల్పబడగలవని చెప్పారు.

బంగారం వ్యాపారులు బంగారాన్ని 14 క్యారట్ల వన్నెకు తయారు చేయడానికి తగు అవకాశాలు కలిగించగలమని మంత్రి చెప్పారు. వ్యాపారులు బంగారాన్ని నగల రూపంలో కొనుగోలుచేసి, దానిని 14 క్యారట్‌ల వన్నెకు మార్చవలసి వుంటుందని అన్నారు.

వ్యాపారులు బంగారాన్ని మార్కెటులో కొన్నధరపై 14 క్యారటుల బంగారం ధరను నిర్ణయించుకొనడం అధరవడి వుంటుందని అన్నారు.

14 క్యారట్‌ల బంగారాన్ని 22 క్యారట్‌ల బంగారం రేటుకు సమానంగా ఇప్పుడు విక్రయించడం జరుగుతున్నదని. దీనిని కూడా అదుపుచేసే చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా మురార్జీ సమాధానమిస్తూ, "నేను ఏమి చేయగలనో ఇప్పుడే చెప్పలేను. పరిస్థితి విషమించినప్పుడు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసి వుంటుంది. అధిక ధరకు బంగారాన్ని ప్రజలు మాత్రం ఎందుకు కొనాలి. ఆ విధంగా కొనవద్దని మీరైనా చెప్పండి" అని చెప్పారు.

నిర్ణీతమైన ధరకు 14 క్యారెట్‌ల బంగారాన్ని సప్లై చేయగల పరిస్థితికి చేరుకొనగలిగే వరకు ప్రభుత్వం బహిరంగా ఒక ధరను నిర్ణయించవలసిందని ఆయన చెప్పారు. అసలు ప్రభుత్వం వద్ద చాలినంత బంగారమే వున్నపక్షంలో కంట్రోలు ఉత్తర్వులే అవసరం లేదు కదా అని అన్నారు.

బంగారం అక్రమరవాణాను అరికట్టడంలో ప్రభుత్వం పత్పలితాలను సాధించినదని ఆయన స్పష్టం చేశారు.

కోలారు గనులలో బంగారం ఉత్పత్తి రేటు అంతర్జాతీయ మార్కెటు ధరకంటె హెచ్చుగా వుండడానికి కారణ మేమిటని ప్రశ్నించగా మంత్రి సమాధానమిస్తూ, త్రవ్వకము కార్యక్రమం పదివేల అడుగులలోతున జరుగుతున్నదని దీనివల్ల ఉత్పత్తి ఖర్చు పెరుగుతున్నదని, చెప్పారు.

కోలారు గనులలో బంగారాన్ని మితవ్యయంతో ఉత్పత్తి చేయలేని పరిస్థితిలో గనులను మూసివేయడానికి ప్రభుత్వం సంకల్పించినదని తెలియ జేశారు. అంతేకాక కోలారు గనుల నుంచి లభ్యమవుతున్న బంగారం కూడా స్వల్పంగానే వుంటున్నదని చెప్పారు.

దేశంలో ఉప ఎన్నికల ఫలితాలు

వివిధ పక్షాల బలాబలాలు

న్యూఢిల్లీ, జూన్ 9 —1962 సాధారణ ఎన్నికల తర్వాత దేశంలో మొత్తం 57 ఉప ఎన్నికలు జరిగాయి. వీటిలో పది లోక సభ స్థానాలకు, 47 అసెంబ్లీ స్థానాలకు జరిగాయి.

లోక సభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు నాలుగు స్థానాలను, జనసంఘం ఒక స్థానాన్ని కోల్పోగా, స్వతంత్ర పార్టీ రెండు స్థానాలను సంపాదించింది. సోషలిస్టులు ఒకటి, డి ఎమ్. కె.ఒకటి, ఇండిపెండెంట్‌లు ఒకటి గెలుచుకున్నారు.

శాసన సభ స్థానాలకు సంబంధించినంత వరకు కాంగ్రెసుకు మూడు, పి. ఎస్. పి, కి రెండు స్థానాలు లభించాయి. హిల్ లీడర్స్ కాన్ఫరెన్సు, ఇండిపెండెంట్లు రెండు సీట్లు చొప్పున కోల్పోయారు. స్వతంత్ర పార్టీ ఒక స్థానాన్ని కోల్పోయింది. కమ్యూనిస్టులు రెండు. ముస్లింలీగు రెండు సీట్లను, జనసంఘం ఒక సీటును తిరిగి సంపాదించుకున్నవి.

అత్యయిక పరిస్థితిని ప్రకటించిన తర్వాత 41 ఉప ఎన్నికలు జరిగినవని, వీటిలో లోక సభకు ఏడు, అసెంబ్లీ స్థానాలకు 24 ఉప ఎన్నికలు జరిగాయి.

కాంగ్రెసుపార్టీ ఈ ఉప ఎన్నికలలో లోకసభ స్థానాలు మూడింటిని కోల్పోయింది. ఒక స్థానం లభించింది. జనసంఘం ఒక సీటు కోల్పోయింది. స్వతంత్రపార్టీ ఒకటి, సోషలిస్టులు ఒకటి, ఇండిపెండెంట్లు ఒకటి స్థానాలను సంపాదించారు.

అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసుకు ఆదనంగా మూడు, పి. ఎస్. పి కి ఒక స్థానం లభించాయి.

హిల్‌లీడర్స్ కాన్ఫరెన్సు రెండు స్థానాలను కోల్పోగా, జనసంఘం, స్వతంత్ర పార్టీలు ఒకసీటు చొప్పున గెలుచుకున్నాయి కమ్యూనిస్టుపార్టీ ఒక స్థానాన్ని సంపాదించింది. ఇండిపెండెంట్‌లకు రెండు సీట్లు లభించాయి.

"బోకారో ఫ్యాక్టరీ నిర్మాణం తథ్యం"

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పునరుద్ఘాటన

కలకత్తా, జూన్ 9—

బోకారో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించకపోవడం మనకు చాలా నష్టదాయకమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

ఆయన ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ బోకారో ఫ్యాక్టరీని సాధ్యమైనంత త్వరలో నిర్మించడం అందరికి హర్షదాయకమని, మనం దీని నిర్మాణాన్ని విరమింపకపోయిన, తప్పక నెలకొల్పి తీరగలమని ఆయన ఉద్ఘాటించారు.

ఈ ఫ్యాక్టరీకి కెనెడీ ప్రభుత్వం చేయతలపెట్టిన సహాయాన్ని అమెరికన్ వర్గాలలో కొందరు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని వచ్చిన వార్తలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సమాధానమిస్తూ అట్టివారిలో ప్రవేట్ రంగంలో అనుక్తిగలవారు వుంటే వుండవచ్చునని అన్నారు.

అనేక మందికి అనేక రకాలైన అభిప్రాయాలు వుంటవని. వాటిని మార్చడానికి ప్రయత్నించడం మన పని కాదని శ్రీ సుబ్రహ్మణ్యం వాక్రుచ్చారు.

ఇకముందు దేశంలో ఏ ఉక్కు కర్మాగారాన్నైనా ప్రభుత్వ రంగంలోనే స్థాపించాలన్నది ప్రభుత్వ విధానమని ఆయన ఉద్ఘాటించారు.

ఉక్కు ఫ్యాక్టరీలలో ప్రైవేట్ వ్యాపారులు స్వల్పంగా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధాంతరీత్యా తాను వ్యతిరేకినికానని ఆయన చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీలలో ప్రైవేట్ వ్యాపారుల భాగస్వామ్యంవల్ల ప్రయోజనమున్నదా లేదా అనే సమస్యపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం పరిశీలించి పై విధంగా సూచించినట్లు ఆయన చెప్పారు.

మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఎయిడ్ ఇండియాక్లబ్ సహాయంతో జరిగిన కోతవల్ల ఉక్కు ఫ్యాక్టరీల పురోభివృద్ధికి ఇప్పుడే దెబ్బ తగులుతుందని తాను భావించడం లేదన్నారు. అయితే వచ్చే జూలై మాసంలో ఆర్థిక సహాయం హెచ్చగల అవకాశాలు కలవని తాను భావిస్తున్నానన్నారు.

ఏమైనప్పటికి ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం ఇలహీన పడబోదని మంత్రి వివరించారు.

ప్రెసిడెంట్ కెనెడీ

హనోయి, జూన్ 9 — అమెరికన్ మేయర్స్ కాంగ్రెస్‌కు హోజర్మ్యోడిమ్ తంగత శనివారం రాత్రి ప్రెసిడెంట్ కెనెడీ ఇక్కడికి వచ్చారు.

పెకింగ్ ప్రచారానికి తగిన జవాబు

దియోలీ శిబిరంలో అధికారులు తమను బాగా చూస్తున్నట్టు చైనీయుల ప్రకటన

తమను తిరిగి స్వదేశానికి పంపవలదనికూడా హోం మంత్రి శ్రీ శాస్త్రికి కొందరి విజ్ఞప్తి

దియోలి, జూన్ 9—

కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడికి వచ్చి చైనీయులు నిర్బంధంలోవున్న శిబిరాన్ని సందర్శించగా అందులోవున్నవారు తమను భారతీయ అధికారులు చాలా బాగా చూస్తున్నారని తెలిపారు.

తమకు మంచి ఆహారం అందచేస్తున్నారని. అన్నివిధాలా బాగా చూస్తున్నారని, అధికారులపై ఎలాంటి ఫిర్యాదులు చేయవలసిన అగత్యం తమకు కలగలేదని వారు హోంమంత్రితో అన్నారు.

శ్రీ శాస్త్రి ఈ శిబిరానికి వెళ్ళగానే అందులో వున్న చైనీయులు ముకుళిత హస్తాలతో ఆయనకు నమస్కరించి స్వాగతం చెప్పారు.

తమను తిరిగి చైనాకు పంపవద్దనికూడా వారిలోని కొందరు హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చైనా నిర్బంధితులను ఇండియాలో పరిగణించడం లేదని చైనా ప్రచారం చేస్తున్న దృష్ట్యా ఇక్కడి చైనీయులు తనతో చెప్పిన మాటలు హోం మంత్రికి సంతోషం కలిగించాయి.

నేటి ఉదయం ఆయన ఈ శిబిరంలో రెండు గంటలసేపు చైనీయులతో గడిపారు. రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, రాష్ట్ర హోం మంత్రి శ్రీ మదూర్‌దాస్ మాథుర్ కేంద్ర హోం శాఖ ఉప మంత్రిణి శ్రీమతి తంగ్ద శేఖర్‌లతో కలసి హోం మంత్రి ఈ శిబిరానికి వచ్చారు.

ఈ శిబిరంలో మొత్తం 920 మంది నిర్బంధితులున్నారు. వారిలో చాలామంది హోం మంత్రికి తమ తమ వివరాలు గదులను చూపించారు.

పెక్కుమంది హిందీలోను, ఇంగ్లీషులోను శ్రీ శాస్త్రితో మాట్లాడారు.

శ్రీ శాస్త్రి ఈ శిబిరాన్ని సందర్శించిన తర్వాత ఇక్కడి చైనీయుల ఆరోగ్యంచాలా బాగున్నట్టున్నదని చెప్పగా అవునని అహాయ్ అనే చైనీయుడు తెలిపాడు. అహాయ్ వృత్తి రీత్యా ఇంజనీరు.

తమ పిల్లలకు విద్య సౌకర్యాలు లేకపోవడం ఒక్కటితప్పిస్తే ఈ శిబిరంలో తమకు మరేలాంటి లోటుపాట్లులేవని అహాయ్ తదితరులు శ్రీ శాస్త్రితో చెప్పారు.

"మాకు వున్న ఫిర్యాదు అలా ఇక్కడ మేము పనిలేకుండా జీవిస్తున్నామన్నదే" అని వారిలో ఒకరు ఫలక్రిత అన్నారు.

హోం మంత్రి శ్రీ శాస్త్రి కలుసుకున్న చైనీయులలో ఎం. ఎ. చదువుతున్న ఒక విద్యార్థిని కూడా వుంది.

ఆమె హోం మంత్రితో ఇంగ్లీషులో మాట్లాడుతూ తాను ఎం. ఎ. పరీక్షకు చదువుతున్నానని తనకు పుస్తకాలు దొరకక పోవడం ఒక్కటే చికాకుగా వున్నదని తెలిపింది.

త్వరలో ఆమెకు కావలసిన పుస్తకాలు అందగలవని హోం మంత్రి చెప్పారు.

"నీకు రాజకీయాలవల్ల ఆసక్తిలేదా"అని హోంమంత్రి ఆమెను ప్రశ్నించగా లేదని ఆమె జవాబు యిచ్చింది.

"ఈ శిబిరంలో జీవితం ఎలావున్నది?" అని శ్రీ శాస్త్రి అడుగగా హాస్టల్‌లో బస నిచ్చినట్టు వున్నదని ఆ విద్యార్థిని చెప్పింది

కాలిపాంగ్‌నుంచి వచ్చిన మరొక చైనీయుడు హోం మంత్రితో మాట్లాడుతూ తనను తిరిగి చైనాకు పంపవద్దని కోరాడు.

తమకు కావలసిన దానికంటె ఎక్కువగా రేషన్‌లు ఇస్తున్నట్టు కొందరు చైనీయులు తెలిపారు.

ఇక్కడ నిర్బంధంలోవున్న చైనీయులకు అవసరమైనంత వరకు ఆహారపదార్థాలను సరఫరా చేయడంతోపాటు రోజుకు ఐదు రూపాయలు అలవెన్సుకూడా ఇస్తారు.

ఇటీవల వీరికి బట్టలు కొనుక్కునే నిమిత్తం ఒక్కొక్కరికి 50 రూపాయలు ఇచ్చారు.

ఈ శిబిరాన్ని చూసి హోం మంత్రి తిరిగి వెడుతుండగా చైనీయులలో ఒకడు ఆయన తమను చూడడానికి వచ్చినందుకు కృతజ్ఞత తెలిపాడు.

శిబిరంలో ఒకచోట ఒక చైనీయుడు తాను కొన్ని నూతనవలు చేయనన్నట్టు తెలపగా వాటిని వ్రాసి యివ్వవలసిందని, వెంటనే తాను పరిశీలింప గలనని హోం మంత్రి అన్నారు.

నిర్బంధంలో వున్న చైనీయుల కోసం ఏర్పాటుచేసిన ఆస్పత్రిని కూడా శ్రీ శాస్త్రి సందర్శించారు.

ఆత్యయికస్థితి ఆవశ్యకత

కోట, జూన్ 9—హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ మాట్లాడుతూ, రక్షణకు సంబంధించిన చర్యలను త్వరితగతి తీసుకొనడానికే ఆత్యయిక స్థితిని ప్రకటించడం జరిగినదన్నారు.

ఇప్పుడు అందుకోవలసే దానికి కొనసాగిస్తున్నట్టు కూడా చెప్పారు.

ప్రపంచ వ్యవహారాలు భారతీయ సమితి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఇండియా, రక్షణ నిబంధనలను దుర్వినియోగం చేసిన ఒక్క సంఘటననైనా ఎవరైనా చూపగలరా? అని ఆయన ప్రశ్నించారు

దేశ రక్షణ స్థోమతను పెంపొందించడానికి అన్ని విధాలా సత్వర కృషి కొనసాగాలని ఇందుకు అవరోధంగా వుండే ఏ చర్యలను తీసికొన రాదని ఆయన అన్నారు.

సరిహద్దులో అసాధారణ పరిస్థితులు చాలా కాలం పాటు వుండగలవని అందువల్ల నైతికంగను ఆర్థికం గానూ కూడా దేశం పటిష్ఠం కాగలవని ఆయన చెప్పారు.

హైదరాబాద్ టాక్సీడ్రైవర్ల సమ్మె

రవాణాశాఖ కమిషనర్ హామీ దృష్ట్యా విరమణ

హైదరాబాద్, జూన్ 10— మోటారు డ్రైవర్ల సాదక బాధకాలను గురించి వివరించేందుకు డ్రైవర్ల ప్రతినిధివర్గం మొన్న ఇక్కడ రవాణా శాఖ కమిషనర్‌ను కలుసుకున్నది.

పెట్రోల్, మోటారు విడిభాగాలు, టైర్ల ధరలు పెరిగినవని టాక్సీ వ్యాపారం నష్టం వస్తున్నదని. మైలుకు వదినయాపైసలు చార్జీని పెంచాలని వీరు సూచించారు. టాక్సీ డ్రైవర్లకు రెండు జతల దుస్తులు యివ్వాలని అభ్యర్థించారు.

టాక్సీడ్రైవర్ల సమస్యలను సామరస్యతతో పరిశీలించి తగుచర్యలు గైకొనగలమని రవాణాశాఖ కమిషనర్ హామీ నిచ్చారని తెలుస్తున్నది.

రవాణా శాఖ కమిషనర్ హామీ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మోటారు డ్రైవర్స్ యూనియన్ సమ్మె ప్రతిపాదనను విరమించారు.

వర్గీకృత ప్రకటనలు

పెండరు నోటీసు

పెడన పంచాయతీ, కృష్ణా జిల్లా.

పెడన పంచాయతీకి కావలసియున్న 80 లోరింగు పంపులు సప్లయి చేయుటకుగాను సీలువేయబడిన పెండర్లు పెడన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే పంచాయతీ ఆఫీసులో 17-6-63 తేదీ సోమవారం సాయంకాలం 4 గంటలవరకు తీసుకోబడి ఆ దినమే సాయంత్రం 5 గంటలకు హాజరైన పెండరుదారుల సమక్షంలో పెండర్లు పరిశీలన నిమిత్తం తెరువబడును. పెండర్లు పంపుకోగోరువారు రూ. 160/- పెండరు డిపాజిటు చెల్లించి రశీదు పెండరు దరఖాస్తుకు జతపరచి పంపుకోవలెను.

పెండరు షరతులు తదితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి పొందవచ్చును.

పెడన. (సం) జి. వి. రామచంద్రరావు.
8-6-63. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

EDUCATIONAL

ఆంధ్ర యూనివర్సిటీ -
యూనివర్సిటీ కళాశాలలు -
కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

బి. ఎస్‌సి లో కృతార్థులైన అభ్యర్థులకు సివిల్ ఇంజ

గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలు

అమలుకు అదనపు నిధులు కేటాయించే విషయమై రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన

తృతీయ ప్రణాళిక లక్ష్యాలలో సగానికిపైగా సాధించినట్టు శ్రీ నరసింగరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10—

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలను త్వరిత గతిని అమలు జరపడానికి ఉపయుక్తంగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థకు అదనపు నిధులు కేటాయించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు తెలిపారు.

అదనపు నిధులు కేటాయించు సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సీలం వంజీవ రెడ్డితో చర్చించామని మొన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంజనీర్స్ అసోసియేషన్ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగిస్తూ చెప్పారు.

తృతీయ ప్రణాళికలో రూపొందించిన గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలలో సగానికి పైగా ఇప్పటికన్నదే విద్యుచ్ఛక్తి సంస్థ అమలు జరిపినదని, కాగా గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను ఇకపై అమలు జరపడానికి నిధుల కొరత ఏర్పడినదని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి సంస్థను మరింత విశాల ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించు సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, వచ్చే పార్లమెంటు సమావేశంలో ఈ మేరకు బిల్లును ప్రతిపాదించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఇంజనీర్లు తమ వృత్తి సహకారాన్ని విద్యుచ్ఛక్తి సంస్థకు అందజేయాలని ఇతర శాఖలకు ఆదర్శప్రాయంగా వుండేవిధంగా విద్యుచ్ఛక్తిశాఖను రూపొందించాలని ఆయన సూచించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. పార్థసారథి స్వాగతం చెప్పారు.

విద్యుచ్ఛక్తిసంస్థ పనితీరులను పునర్వ్యవస్థీకరించాలని ఆయన సూచించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బి. వి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

విజయవాడలో శ్రీ ఎస్. కె. రామన్ గౌరవార్థం విందు

పౌరరైఫిల్ శిక్షణ కేంద్రంవారి ఆధ్వర్యాన

విజయవాడ, జూన్ 10— స్థానిక ఎన్. సి. సి. కమాండింగ్ ఆఫీసర్ శ్రీ ఎస్. కె. రామన్, ఎన్. సి. సి. డైరెక్టర్‌గా ఢిల్లీ బదిలీ అయి వెడుతున్న సందర్భంలో స్థానిక పౌరరైఫిల్ శిక్షణ కేంద్రంవారు ఆయన గౌరవార్థం 5వ తేదీన రాత్రి వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ శాసన మండల ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎన్. రాజు అధ్యక్షత వహించారు. ఈ విందుకు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎమ్. ఎ. ఖుద్దూస్, శ్రీ డి. ఎస్. రాజు (విశాఖపట్నం) ప్రభృతులు హాజరయ్యారు. డాక్టర్ ఏ. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

ఖట్మండూలో ఆసియా చిత్రకళా ప్రదర్శనం

న్యూఢిల్లీ, జూన్ 10— నేపాల్ రాజు 44 వ జన్మదినోత్సవం సందర్భంలో ఏర్పాటు చేస్తున్న ఆసియా సమకాలీన చిత్రకళా ప్రదర్శనంలో పాల్గొనడానికి నేపాల్ ప్రభుత్వం ఆహ్వానంపై ముగ్గురు చిత్రకారులను ఇండియా ప్రభుత్వం పంపుతున్నది.

ఈ ముగ్గురు చిత్రకారులు వీరు: ధన్‌రాజ్ భగత్, మక్బూల్ ఆలీ, పి. టి. రెడ్డి. వీరు నేపాల్‌లో నాలుగు రోజులు వుంటారు.

నవభారత గురుకులం
ఉన్నత వసతి పాఠశాల,
రాజమండ్రి

Grade ii సందితులు ఇరువురు కావలయును. దరఖాస్తులు కరస్పాండెంటుగారికి వంపుతూ ఒక కాపీ D.E.O. గారికి కూడా పంపవలెను.

కరస్పాండెంటు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 10 — విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 112 ఫారెన్‌హైట్ డిగ్రీలు ఉన్నది

బస్సు క్రిందపడి బాలుని దుర్మరణం

మన్నేరు బ్రిడ్జివద్ద దుర్ఘటన

కందుకూరు, జూన్ 10— మొన్న రెండవ తేదీన బి. వీరాస్వామి అనే ఒక బాలుడు మన్నేరు బ్రిడ్జి వద్ద పొదిలి-నెల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్ క్రిందపడి దుర్మరణం చెందాడు.

ఈ బస్సు సింగరాయకొండ వెడుతుండగా మన్నేరు బ్రిడ్జిమీద ఈ దుర్ఘటన జరిగిందట.

ఏడేళ్లు వయసుగల ఈ బాలునకు ప్రమాదమైన గాయాలు తగలగా కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అయితే అతడు సాయంత్రానికి చనిపోయాడు. సింగరాయకొండ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం దర్యాప్తు చేస్తున్నారు.

మద్రాసు ప్రభుత్వం మదురైలోని శ్రీ మీనాక్షి సుందరేశ్వర దేవస్థానం వారు ఒక బాలికోన్నత పాఠశాలను ప్రారంభించడానికి అనుమతి నిచ్చినట్టు తెలుస్తున్నది.

చలనచిత్ర పరిశ్రమపై పన్నులు

తగ్గింపుకు శ్రీ మురార్జీ హామీ

మద్రాసు, జూన్ 10— సినిమా నటులకు దొంగచాటుగా యిస్తే ధనాన్నిగురించి తెలియజేయడంలో నిర్మాతలు ప్రభుత్వానికి సహాయపడిన పక్షంలో పన్నుల తగ్గింపును తాను తోడ్పడగలనని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ మొన్న ఇక్కడ హామీ యిచ్చారు.

నటులకు యిచ్చే మొత్తంలో 25 శాతం మాత్రమే బహిరంగంగా ప్రకటించబడుతున్నదని, మిగిలినదంతా తెరవెనుకే యిస్తున్నారని దానివల్ల నటులనుంచి అదాయం పన్నును వసూలు చేసేవిషయంలో ప్రభుత్వానికి భారీ నష్టం వస్తున్నదని ఆయన చెప్పారు.

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి సమావేశంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ, ఎక్కువమంది నిర్మాతలు ప్రభుత్వంతో సహకరించడానికి అంగీకరించినట్లయితే ఏ నటులు పన్నులను విధించడానికి వీలుపడదని అన్నారు.

చలనచిత్రాల విడివిని తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముడి ఫిలింను ఇండియాలోనే ఉత్పత్తి చేస్తున్నట్లయితే చిత్రాల నిడివి ప్రశ్న ఉత్పన్నమవదని, ఎక్స్‌పోజ్ రేట్ల పెరుగుదల విడివిని బట్టే వుంటుందని ఆయన వివరించారు.

అంతకుముందు ఫిలింవాణిజ్య మండలి అధ్యక్షుడు ఎ. ఎల్. శ్రీనివాసన్ మంత్రిని అహ్వానిస్తూ, చలనచిత్ర పారిశ్రామికులకు పన్నుల భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తిచేశారు.

కేరళ మంత్రులపై అవినీతి ఆరోపణలు

దర్యాప్తు అవసరమని తాను భావించడం లేదని ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ప్రకటన

తిరువేంద్రం, జూన్ 10—

కొందరు రాష్ట్ర మంత్రులపై అవినీతి ఆరోపణలను గురించి దర్యాప్తు జరపడం అవసరమని తాను భావించడంలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

తనపైన, పరిశ్రమల మంత్రి శ్రీ దామోదర మీనన్‌పైన అవినీతి ఆరోపణలు చేస్తూ వార్తలు ప్రకటించిన కొన్ని కమ్యూనిస్టు పత్రికలపై పెట్టిన కేసులను, అన్ని విషయాలను పూర్తిగా పరిశీలించిన మీదట ప్రభుత్వం ఉపసంహరించు కొన్నదని శ్రీ శంకర్ పి. టి. ఐ. విలేకరికి తెలిపారు.

శ్రీ శంకర్, శ్రీ దామోదర మీనన్ పై అవినీతి ఆరోపణపై దర్యాప్తు జరపాలని కోరుతూ కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. కె. గోవిందనాయర్ మొన్న చేసిన ప్రకటనపై శ్రీ శంకర్ వ్యాఖ్యానించారు.

స్వచ్ఛమైన పరిపాలనా శ్రేయస్సుదృష్ట్యా ఇటువంటి దర్యాప్తు అవసరమని శ్రీ గోవిందన్‌నాయర్ పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీ శంకర్ దానిపై మాట్లాడుతూ, దర్యాప్తుకై చేసే సూచనలో అంతరంగికంగా ఏదో ప్రధాన లక్ష్యం వున్నట్టు తోస్తున్నదన్నారు.

కమ్యూనిస్టులకు అనుకూలించే విధంగా విరాధారమైన ఆరోపణలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, కమ్యూనిస్టువర్గాలు చేసే పన్నాగాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఘటించగలదని ఆయన చెప్పారు.

ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కోరినట్టయితే ప్రభుత్వం ఏమి చేస్తుందని ఆయనను ప్రశ్నించగా ఇటువంటి దర్యాప్తు అవసరమని తాను భావించడం లేదని చెప్పారు.

ఆరోపణలు వున్నప్పటికి విచారణల వైఖరి సూచించినట్టుగా, ఇది ప్రభుత్వాన్ని బలహీనం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ చేసే రాజకీయ కుతంత్రమే అని శ్రీ శంకర్ అన్నారు.

ఈ ఆరోపణలు కాంగ్రెస్ మంత్రుల పేరు ప్రతిష్ఠలు తగ్గించడానికి కూడా ఉద్దేశింపబడినవని ఆయన చెప్పారు.

వార్తా పత్రికలపై కేసులను ఉపసంహరించుకొనడానికిగల పరిస్థితులను గురించి ఆయన వివరిస్తూ ఈ విచారణలు జరపడానికి ముందు కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతో తాము చర్చలు జరిపామని, అయితే వాటి ఉపసంహరణ వేరే విధంగా జరిగిందని చెప్పారు.

ఆత్యయిక పరిస్థితి కారణంగా యుద్ధకృషిలో ప్రతివారు సహకరించడం అవసరమైనందువల్ల పత్రికా ప్రతినిధుల విజ్ఞప్తిని మన్నించి తాము ఈ పత్రికలపై కేసులను ఉపసంహరించు కొన్నామని శ్రీ శంకర్ తెలియజేశారు.

నాగ విద్రోహులచే గస్తీ సైనికుని హత్య

మణిపూర్‌లో

ఇంఫాల్, జూన్ 10— మణిపూర్‌లోని సేమెంగ్లాన్ పోస్టు దగ్గిర నాగ విద్రోహులచే గస్తీ దళానికి చెందిన ఒక సైనికుడు హతమైనట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలియజేస్తున్నవి.

ఈ సమాచారం అందగానే సాయుధ దళం ఒకటి ఆ ప్రాంతానికి తరలించబడింది.

మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ జూన్ 8 వ తేదీన మాట్లాడుతూ, ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో తగిన సమయం వచ్చినప్పుడు హోం గార్డులు దానికి తగినట్టుగా తమ విధులను సమర్థంగా నిర్వర్తించగలరని ఆశిస్తున్నానని చెప్పినట్టు ఉదకమండలం వార్త.

క్రీడాభిరామం:

రష్యా పర్యటనకు భారత వాలీబాల్ జట్టు

ముగ్గురు ఆంధ్ర క్రీడాకారులకు స్థానం

ఎన్నిక:

పాటియాలా, జూన్ 10—

సోవియెట్ యూనియన్‌లో పర్యటించనున్న భారతీయ వాలీబాల్ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్ళను ఎన్నిక చేశారు.

ఈ జట్టుకు నృపజిత్‌సింగ్ (పంజాబ్) కెప్టెన్‌గా వుంటారు. ఈ జట్టు అక్కడ 14 రోజుల పాటు పర్యటిస్తుంది.

ముందుగా నిర్ణయించినట్టు వీరు జూలై 12వ తేదీన గాక 21వ తేదీన మాస్కో వెడతారు.

ఈ జట్టులో వెళ్ళనున్న 15 మంది పట్యుల పేర్లను అఖిల భారత వాలీబాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. అరోరా మొన్న ప్రకటించారు.

ఈ జట్టు మాస్కో వెళ్ళకోమే ముందు పాటియాలాలో శిక్షణ ఇస్తారు. ఈ జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్ళు కలరు.

వాలీబాల్ జట్టులో సభ్యుల పేర్లు:

నృపజిత్‌సింగ్ (కెప్టెన్). యశపాల్ మాలిక్, దేశరాజ్, మెహర్‌సింగ్(పంజాబ్) గోపాల్, ఖాలిద్, అసదుల్లా (ఆంధ్రప్రదేశ్), షేక్, యాదవ్ (సర్వీసెస్), జోసఫ్ (కేరళ), మున్నీలాల్ (రైల్వేస్), అనవాష్టియా (మైసూరు).

స్టాండ్‌బైలు: నిడిరన్ని (రైల్వేస్), ఇఖెని (సర్వీసెస్), రాజ్‌పాల్ (ఢిల్లీ).

థాయిలెండ్ జట్టు తరపున ఒక సువర్ణ పతకం, వ్యక్తిగతంగా మూడు సువర్ణ పతకాలు, రెండు రజతపతకాలు, రెండు కంచుపతకాలు గెలుపొందింది. థాయిలెండ్‌కు మొత్తం 24 పాయింట్లు లభించినవి. 19 పాయింట్లు గెలుపొంది జపాన్ ద్వితీయ స్థానాన్ని, మలేయా తృతీయ స్థానాన్ని గెలుపొందాయి.

వివిధ జట్టులకు వచ్చిన పాయింట్లు: థాయిలెండ్ 24, జపాన్ 19, మలేయా 14, ఫిలిప్పీన్స్ 11, ఇరాన్ 10, సింగపూర్ 6, వియత్నాం 2, హాంగ్‌కాంగ్ 0.

1964 ఒలింపిక్ బాస్కెట్‌బాల్ పోటీలు

16 దేశాలు పాల్గొనగలవని జపాన్ ప్రకటన

టోక్యో, జూన్ 10—1964 అక్టోబర్ 11 వ తేదీ నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న ఒలింపిక్ బాస్కెట్‌బాల్ పోటీలలో 16 దేశాలు పాల్గొంటాయని జపాన్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నిన్న ఇక్కడ ప్రకటించింది.

ఈ పోటీలు 13 రోజులపాటు జరుగుతాయి, ఈ 16 జట్టులలో అమెరికా, రష్యా, బెజిల్, ఇటలీ, చెకోస్లొవాకియా, యుగోస్లావియా, పోలండ్, ఉరుగ్వే దేశాలు కూడా కలవని ఆ ప్రకటన వెల్లడించింది.

* * * *

శ్రీనగర్, జూన్ 10—క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యవర్గం ఆగస్టు 11 వ తేదీన శ్రీనగర్‌లో సమావేశ మౌతుంది. ఈ బోర్డు సమావేశం కాశ్మీర్‌లో జరగడం ఇదే ప్రథమం.

ఆసియా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్

థాయిలెండ్ కైవసం

కౌలాలంపూర్, జూన్ 10— ఆసియన్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో థాయిలెండ్‌కు ప్రథమ స్థానం వచ్చింది. మొన్న జరిగిన చివరి 4 పోటీలలో ఫిలిప్పీన్ మూడింట ప్రథమస్థానం సంపాదించింది.

ఫిలిప్పీన్స్ సైక్లిస్టులు 17600 మీటర్లు, 4800 మీటర్లు, వందేలీ మీటర్ల పోటీలలో గెలుపొందారు.

రేడియో సమాచారం

బుధవారం, జూన్ 12

(శక 1885 జ్యేష్ఠ 22)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 నాటకరంగం, 7-30 కవిరాయని తోగారావు: వీణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు (హైదరాబాద్ నుంచి రిలే), 8-30 హైదరాబాద్ పలె. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే), 1-30 భారత దేశం - చైనా భూతం: రూపకం, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 రణదుందుభి, 8-00 నాటిక (హైదరాబాద్ నుంచి రిలే), 8-30 జాతి సంసిద్ధత (ఢిల్లీ నుంచి రిలే), 8-40 వాద్యబృందం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 ఉత్తర సరిహద్దులోని పనులు-ప్రసంగం, 9-45 లలిత సంగీతం: వి. సరళ, 10-00 ఎస్. నరసింహులు, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 నాట్యరణనూపుర, జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్.ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రముఖాంశాలు, 7-20 సోరి శ్రీనివాసకర్మ: వయొలిన్, 7-45 ప్రభాతాలే: అయాల్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు: కె. ని. కె. మోహనరాజా, 8-30 చీటవు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 ప్రభాతాలే: అయాల్, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి పలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-30 హైదరాబాద్ బి పలె, 8-00 మిత్రదోహం-నాటికరణ: డి. సోమనాథశాస్త్రి, 8-30 విజయవాడ పలె, 8-45 సుగం సంగీత్, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 విజయవాడ పలె, 9-45 సుగం సంగీత్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 నాట్యరణ సూపన, జన గణ మన: ప్రసారసమాప్తి.

హైదరాబాద్‌లో ఆటల పోటీలు

ఒలింపిక్ జట్టు సహాయార్థం

హైదరాబాద్, జూన్ 10— టోక్యోలో జరుగనున్న ఒలింపిక్స్ పోటీలలో పాల్గొనే ఇండియా జట్టుకు ఆర్థిక సహాయం చేయడానికి ఉద్దేశించి ఈ నెల 30 వ తేదీన ఇక్కడ "వజాక ఉత్సవం" జరపాలని హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నిర్ణయించినది.

ఈ సందర్భంలో ఆటల పోటీలనుకూడా నిర్వహించాలని తీర్మానించారు. ఫుట్‌బాల్, వాలీబాల్ (జూనియర్) బాస్కెట్ బాల్, కబడీ (జూనియర్) కొక్కో (బాలికలు) వాలీబాల్ (స్త్రీలు) బరువు ఎత్తడం మున్నగు ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఆటలపోటీల సంఘం అధ్యక్షుడుగా డాక్టర్ ఎస్. వి. సిపోల్కార్, గౌరవ కార్యదర్శి శ్రీ అహమ్మద్ మెహిద్దీన్ ఎన్నికయ్యారు.

పోటీలలో పాల్గొనగోరువారు శ్రీ ఎల్. వెంకట్రామరెడ్డి, కోఠారికారి శేరాన్ హెచ్. ఎం, సి. పార్కు, ప్లేగ్రౌండ్ సెక్షన్, దరుల్ షిఫా చిరునామాకు వ్రాయాలి.

బస్సురేట్ల హెచ్చింపు ప్రతిపాదన

కృష్ణాజిల్లా వాణిజ్య మండలి నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 10—బస్సురేట్లను పెంచాలనే ప్రతిపాదనపట్ల తమ తీవ్ర నిరసన తెలియజేస్తూ కృష్ణాజిల్లా వాణిజ్య మండలి శ్రీ మునుమూరి జగన్నాథరావు అధ్యక్షతన సమావేశమయి తీర్మానించారు.

కొత్తరేట్లు ననుసరించి మైలుకు ఒక పయాసైన పెరగగలదని, అసలు ప్రస్తుతమున్న బస్సురేట్లు మన పొరుగు రాష్ట్రాలలోని రేట్లకంటె హెచ్చుగా వున్నాయని. దీనిపై నూటికి 20 వంతులు పెంచడం అసమంజసమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాయచూరుకు సుమారు 15 మైళ్ళ దూరంలోవున్న గొంగహళ్ గ్రామంలో మొహరం రోజున రెండు వర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో రాళ్ళు విపరీతంవల్ల ఒక వ్యక్తి వెంటనే మరణించాడని. పెక్కుమంది గాయపడినారని తెలుస్తున్నది.

వాణిజ్య, పరిశ్రమల శాఖ

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

నెల్లూరు జిల్లా కొండయపాలెంలో 1963-64 లో ఈ దిగువ కేంద్రాలలో శిక్షణ పొందడానికి అర్హతగల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి:

వరుస సంఖ్య	యూనిట్ పేరు	కనీస విద్యార్హతలు	శిక్షణ కాలపరిమితి	సీట్ల సంఖ్య	నెలవారి స్టైపండు
1.	వడ్రంగంలో శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం	ప్రాంతీయ భాషలలో వ్రాయడం, చదవడం తెలిసి వుండాలి	11 నెలలు.	12.	రు. 30/-
2.	కమ్మరంలో శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం	డిటో	డిటో	డిటో	డిటో

ఇతర అర్హతలు:

అభ్యర్థులు దృఢకాయులై వుండాలి. వయస్సు 18 మరియు 25 సంవత్సరాల లోపుగా వుండాలి ఎ ఏ వృత్తులలో శిక్షణ పొందగోరుతారో ఆ వృత్తికి చెందిన కుటుంబాలవారి అభ్యర్థులకు ఎనిమిదవ స్టాండర్డ్ వరకు విద్యాభ్యాసం చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఈ దిగువ వివరాలతో అభ్యర్థులు తమ దరఖాస్తులను 20-6-1963 వ తేదీ 5 గంటల లోపుగా అసిస్టెంట్ డైరెక్టర్, వాణిజ్య, పరిశ్రమల శాఖ నెల్లూరు వారికి అందే విధంగా పంపాలి.

దరఖాస్తులో పొందుపరచ వలసిన వివరాలు:

1. అభ్యర్థి పేరు.
2. వృత్తి చిరునామా.
3. వయస్సు.
4. సాధారణ విద్యార్హతలు.
5. వృత్తిలో గతానుభవం.

నిర్ణీత తేదీ కాలం తరువాత అందిన దరఖాస్తులు తిరస్కరించబడును.



వారు కూడా ఒక హెర్క్యులిస్‌ను పొందే అదృష్టం కల్గాలని ఎంతగా కోరుకుంటున్నారో. వారి దృష్టి కొనగల్గిన అత్యుత్కృష్టమైన సైకిలు హెర్క్యులిస్ సైకిలేనని 134కు పైగా వివిధ దేశములందలి ప్రజలకు వారి పిల్లలకుకూడా బాగా తెలుసు. ప్రపంచమందలి దారి సైకిలు నిర్మాణ సంస్థల సాంకేతిక పరిజ్ఞానము అనుభవము ఇండియాలోని టి. ఐ. సైకిల్ ఫ్యాక్టరినుంచి వెలువడు ప్రతి హెర్క్యులిస్ సైకిలు నిర్మాణమందు యిమిడియున్నవి.

హెర్క్యులిస్ సైకిల్ కంటె ఎక్కువైనది జీవితంలో ప్రాణమిత్రుడు

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ - మద్రాసు.

Printed and Published by K. L. M. Prasad at Andhra Printers Ltd., Vijayawada. Editor: Murlo Venkateswara Rao.